సంచలన దినపత్రిక

హంస కలం వార్త

PRGI :T/TG/2026/0126/4786/1242

రిపోర్టర్లు కావలెను

హైదరాబాద్ కేంద్రంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో దిగ్విజయంగా నడుపబడుతున్న [illegible]

పత్రికకు వర్షాల వారిగా స్టాఫర్లు, మండలాల వారిగా

రిపోర్టర్లు కావలెను (అనుభవము గల వారికి ప్రాధాన్యత)

సంప్రదించవలసిన సెల్ నెంబర్

9346255044

9966555449

హంస కలం వార్త

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్,సంపుటి :01,సంచిక :54,చీఫ్ ఎడిటర్ : వడ్ల మధుసూదన్ చారి,వెల రూ. 4/-, బుధవారం 11-03-2026

ఈ చమురు ధరల పెరుగుదల స్వల్పకాలికమే: ట్రంప్



1983 తర్వాత ఇదే తొలిసారి

నెలల తరబడి ఉండదు

అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా ఇరాన్‌పై జరిపిన దాడుల నేపథ్యంలో అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు ధరలు భగ్గుమంటున్నాయి.

అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా ఇరాన్‌పై జరిపిన దాడుల నేపథ్యంలో అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు ధరలు భగ్గుమంటున్నాయి. అయితే ఈ ధరల పెరుగుదల కేవలం మిగతా 2లో

72 గంటల కాల్పుల విరమణ ప్రకటించాలి

ఫిబ్రవరి 5 నుంచి నిరంతర కృషి.

ప్రజా శాంతి పార్టీ అధినేత, గ్లోబల్ పీస్ ఇనిషియేటివ్ అధ్యక్షుడు డాక్టర్ కేఏ పాల్ దేశ రాజధాని న్యూఢిల్లీలో కీలక శాంతి సమావేశాన్ని నిర్వహించారు

ప్రజా శాంతి పార్టీ అధినేత, గ్లోబల్ పీస్ ఇనిషియేటివ్ అధ్యక్షుడు డాక్టర్ కేఏ పాల్ దేశ రాజధాని న్యూఢిల్లీలో కీలక శాంతి సమావేశాన్ని నిర్వహించారుఇరాన్ సుప్రీం లీడర్ మిగతా 2లో

భారత్, చైనాల మైత్రీ కాపాడుకోవాలి

బలమున్న వాడిదే రాజ్యమంటే కుదరదు

ట్రంప్ రాకతో పెరిగిన ఉద్రిక్తతలు

భారత్, చైనాలు సత్సంబంధాలు, మైత్రీని కాపాడుకోవాలని చైనా చైనా అగ్రశ్రేణి దౌత్యవేత్త, విదేశాంగ మంత్రి వాంగ్ యీ తెలిపారు.

భారత్, చైనాలు సత్సంబంధాలు, మైత్రీని కాపాడుకోవాలని చైనా చైనా అగ్రశ్రేణి దౌత్యవేత్త, విదేశాంగ మంత్రి వాంగ్ యీ తెలిపారు.సరిహద్దు ప్రాంతాల్లో శాంతి, అలాగే ఇరు దేశాల మిగతా 2లో

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెట్టి ఈవీ స్కూటర్ల హామీలా?

❄త్వరలోనే కాలేజీ విద్యార్థినులకు ఎలక్ట్రిక్ స్కూటీలు అందించబోతున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ప్రకటనపై కేంద్ర మంత్రి బండి సంజయ్ విమర్శలు గుప్పించారు

❄సీఎం పూటకో మాట మారుస్తున్నారని దుయ్యబట్టారు. కాలేజీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు ఇంకా పెండింగ్ లోనే ఉన్నాయి.

❄సీఎం మాత్రం ఉచిత ఈవీ స్కూటర్లు ఇస్తామని ప్రామిస్ చేస్తున్నారని నిలదీశారు.

త్వరలోనే కాలేజీ విద్యార్థినులకు ఎలక్ట్రిక్ స్కూటీలు అందించబోతున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ప్రకటనపై కేంద్ర మంత్రి బండి సంజయ్ విమర్శలు గుప్పించారు.సీఎం పూటకో మిగతా 2లో

- ఓల్డ్ సిటీకి ఎన్ని నిధులైనా ఇస్తా: సీఎం రేవంత్
- పౌరులకు మంచి వాతావరణం..
- అప్పుడెలా ఉంది.. ఇప్పుడెలా ఉంది..
- తెలంగాణ క్రీడాకారులకు గుడ్ న్యూస్.. స్పోర్ట్స్ రివ్యూలో రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు
- తెలంగాణను అంతర్జాతీయ క్రీడా కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యం దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక అడుగులు వేశారు.
- ఒలింపిక్స్ వంటి మెగా ఈవెంట్లలో రాష్ట్ర క్రీడాకారులు పతకాలు సాధించడమే ధ్యేయంగా 'యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ'ని సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.
- జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో క్రీడాశాఖపై నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్షలో సీఎం భవిష్యత్తు ప్రణాళికలను ఖరారు చేశారు.
- ప్రధానంగా గచ్చిబౌలి స్టేడియంను అంతర్జాతీయ ప్రమాణాలతో పునర్నిర్మించాలని సీఎం సూచించారు.
- అక్కడ ఇండోర్, అవుట్‌డోర్ స్టేడియాలతో పాటు యూనివర్సిటీ కాంప్లెక్స్, అత్యాధునిక హాస్టల్ భవనాలు, వివిధ క్రీడల శిక్షణా కేంద్రాలను అభివృద్ధి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.
- దీనికి సంబంధించి పలు ఆర్కిటెక్చర్ నమూనాలను పరిశీలించిన ఆయన, భవిష్యత్తులో ఒలింపిక్స్, కామన్వెల్త్ క్రీడలకు తెలంగాణ ఆతిథ్యం ఇచ్చేలా మౌలిక సదుపాయాలు ఉండాలని స్పష్టం చేశారు.

గచ్చిబౌలి స్టేడియంను అంతర్జాతీయ ప్రమాణాలతో

పునర్నిర్మించాలి

మెగా ఈవెంట్లలో పతకాలు సాధించడమే లక్ష్యం

యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్శిటీని సిద్ధం చేయాలి

ఒలింపిక్స్, కామన్వెల్త్ క్రీడలకు ఆతిథ్యం ఇచ్చేలా ఉండాలి

స్టేడియాలకు కొత్త శోభ



అక్కడ ఇండోర్, అవుట్‌డోర్ స్టేడియాలతో పాటు యూనివర్సిటీ కాంప్లెక్స్, అత్యాధునిక హాస్టల్ భవనాలు, వివిధ క్రీడల శిక్షణా కేంద్రాలను అభివృద్ధి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. దీనికి సంబంధించి పలు ఆర్కిటెక్చర్ నమూనాలను పరిశీలించిన ఆయన, భవిష్యత్తులో ఒలింపిక్స్, కామన్వెల్త్ క్రీడలకు తెలంగాణ ఆతిథ్యం ఇచ్చేలా మౌలిక సదుపాయాలు ఉండాలని స్పష్టం చేశారు.

తెలంగాణను అంతర్జాతీయ క్రీడా కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యం దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక అడుగులు వేశారు. ఒలింపిక్స్ వంటి మెగా ఈవెంట్లలో రాష్ట్ర క్రీడాకారులు పతకాలు సాధించడమే ధ్యేయంగా 'యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ'ని సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో క్రీడాశాఖపై నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్షలో సీఎం భవిష్యత్తు ప్రణాళికలను ఖరారు చేశారు. మిగతా 2లో

ప్రతిపక్షాలకు ప్రాధాన్యత ఇవ్వట్లేదు..

❄స్పీకర్ అవిశ్వాస తీర్మానంపై చామల కీలక వ్యాఖ్యలు

❄ప్రతి సారి డిస్టర్బ్ చేస్తున్నారు..

❄లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానం పెట్టామని భువనగిరి ఎంపీ, చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు.

❄ఈ మేరకు ఆయన సోమవారం మీడియాతో మాట్లాడారు.పార్లమెంట్ రెండో విడత బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కాబోతున్నాయని అన్నారు.

లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానం పెట్టామని భువనగిరి ఎంపీ, చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ మేరకు ఆయన సోమవారం మీడియాతో మాట్లాడారు.పార్లమెంట్ మిగతా 2లో

పేదల పక్షాన నిలబడి

ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తాం

ఆడబిడ్డల కన్నీళ్లు మీకు మంచిది కాదు

ఖమ్మం వెలుగుమట్ల నిర్వాసితులను పరామర్శించిన కవిత

టూరిస్ట్‌గా రాలేదు, సమస్య పరిష్కారమయ్యేవరకూ పోరాడతానని వెల్లడి

కూల్చిన చోటే ఇళ్లు కట్టివ్వాలని ప్రభుత్వానికి డిమాండ్

ఖమ్మం జిల్లా వెలుగుమట్లలో ఇళ్ల కూల్చివేతల బాధితులను తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఇవాళ పరామర్శించారు. ఇళ్లు కోల్పోయి మిగతా 2లో

సింగరేణిలో రేవంత్ సర్కార్ లూటీ గుట్టు రట్టు!

ఎస్సార్పీ ఓసీ-2 టెండరుతో బాగోతం బయటకు: హరీశ్

రేవంత్.. రైతుభరోసా ఇచ్చే ఉద్దేశం లేదా?

సింగరేణి టెండర్లలో దోపిడీకి 'సైట్ విజిట్ సర్టిఫికెట్' ముసుగులో కాంట్రాక్టర్ల రింగ్ ఏర్పాటు చేసి రేవంత్‌రెడ్డి సర్కార్ చేసిన లూటీ ప్రయత్నం గుట్టు రట్టయిందని మాజీ మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు.

సింగరేణి టెండర్లలో దోపిడీకి 'సైట్ విజిట్ సర్టిఫికెట్' ముసుగులో కాంట్రాక్టర్ల రింగ్ ఏర్పాటు చేస మిగతా 2లో

ఒక దళితురాలిని అవమానించిన ఆ పార్టీని బెంగాల్ ప్రజలు క్షమించబోరు

తృణమూల్‌ను ప్రజలు క్షమించరు

రాష్ట్రపతిని అవమానించడం సిగ్గుచేటు

బెంగాల్ ప్రభుత్వం అన్ని హద్దులూ అతిక్రమించింది

రాష్ట్రపతిని అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేస్తారా?

మమతా బెనర్జీకి నాపై కోపం ఉండొచ్చు



పశ్చిమ బెంగాల్ తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రపతి ముర్మును ఘోరంగా అవమానించిందని ప్రధాని మోదీ మండిపడ్డారు. ఒక దళితురాలిని అవమానించిన ఆ పార్టీని బెంగాల్ ప్రజలు క్షమించబోరని తేల్చిచెప్పారు. ప్రధాని మోదీ ఆదివారం ఢిల్లీలో పర్యటించారు. మిగతా 2లో

ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో సైదాపూర్ రోల్ మోడల్ గా నిలవాలి

❖రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో సైదాపూర్ మండలం రోల్ మోడల్ గా నిలవాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపు నిచ్చారు.

❖పరిసరాల పరిశుభ్రతతో పాటు మండల సమస్యల పరిష్కారానికి అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసికట్టుగా పని చేయాలని సూచించారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో సైదాపూర్ మండలం మిగతా 2లో

- కేసీఆర్ హయాంలో డిసెంబర్ నెలలో రైతుబంధు పడేదన్న కేటీఆర్
- ఇప్పుడు కోతల సమయం వచ్చినా రైతుబంధు పడలేదన్న కేటీఆర్
- రుణమాఫీ చేశానని అనుకుంటున్నానని రేవంత్ రెడ్డి చెప్పడం విడ్డూరమని వ్యాఖ్య
- 'రాహుల్ బంధు' పథకం కింద ప్రతి సంవత్సరం రూ.1000 కోట్లు ఇచ్చి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన పదవిని కాపాడుకుంటున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు.
- సిరిసిల్లలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, కేసీఆర్ హయాంలో డిసెంబర్ నెలలో రైతుబంధు పడేదని, కానీ ఇప్పుడు కోతల సమయం వచ్చినా కాంగ్రెస్ ప్రభుత్వం వేయలేదని విమర్శించారు.
- రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాలనలో రైతుబంధును నిలిపివేసి 'రాహుల్ బంధు' పేరుతో కొత్త పథకం తెచ్చారని ఎద్దేవా చేశారు.

రైతుబంధు ఎగ్గొట్టి..

రాహుల్ బంధు ఇస్తున్నారు!

రాహుల్ బంధు కింద రేవంత్ రెడ్డి రూ.1000 కోట్లు పంపిస్తున్నారు

పదవి కోసం రూ. 1000 కోట్లా?

రుణమాఫీపై రేవంత్ వ్యాఖ్యలకు కౌంటర్

హైదరాబాద్‌లో పాలన అస్తవ్యస్తం

రాష్ట్రంలో రైతులకు అందాల్సిన 'రైతుబంధు'ను నిలిపివేసి, ఢిల్లీలోని గాంధీ కుటుంబం కోసం 'రాహుల్ బంధు' పథకాన్ని అమలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు.సిరిసిల్లలో జరిగిన ఒక కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు.

'రాహుల్ బంధు' పథకం కింద ప్రతి సంవత్సరం రూ.1000 కోట్లు ఇచ్చి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన పదవిని కాపాడుకుంటున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. మిగతా 2లో

తక్కువ ధరకే నాణ్యమైన విద్యుత్

- రికార్డు స్థాయి విద్యుత్ డిమాండ్
- తక్కువ ధరకే నాణ్యమైన విద్యుత్..
- తెలంగాణ రాష్ట్రంలో పెరుగుతున్న విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని, రామగుండం ఎన్టీపీసీ నిర్మిస్తున్న రెండో దశ థర్మల్ పవర్ ప్రాజెక్టుతో విద్యుత్ కొనుగోలు ఒప్పందం చేసుకోవాలని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు.

తెలంగాణ రాష్ట్రంలో పెరుగుతున్న విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని, రామగుండం ఎన్టీపీసీ నిర్మిస్తున్న మిగతా 2లో

ఈ చమురు ధరల పెరుగుదల స్వల్పకాలికమే: ట్రంప్

స్వల్పకాలికమేనని, ప్రపంచ భద్రత, శాంతి కోసం మనం చెల్లించే "చిన్న మూల్యం" మాత్రమేనని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు.ఈ మేరకు ఆయన ఆదివారం తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రుత్ సోషల్' లో ఒక పోస్ట్ చేశారు. 'ఇరాన్ అణు ముప్పు పూర్తిగా తొలగిపోయిన వెంటనే చమురు ధరలు వేగంగా పడిపోతాయి. అమెరికా, అలాగే ప్రపంచ భద్రత, శాంతి కోసం ఈ మాత్రం స్వల్పకాలిక ధరల పెరుగుదలను భరించడం చాలా చిన్న విషయం' అని ట్రంప్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు.కాగా, గత కొన్ని రోజులుగా ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్త దాడులు ప్రారంభించినప్పటి నుంచి చమురు ధరలు భారీగా పెరిగాయి. మార్చి 1983 తర్వాత ఒకే వారంలో ఈ స్థాయిలో ధరలు పెరగడం ఇదే తొలిసారి అని అంతర్జాతీయ మీడియా స్పష్టం చేసింది. మధ్యప్రాచ్యంలో యుద్ధ వాతావరణం కారణంగా చమురు ఉత్పత్తి, రవాణాకు తీవ్ర ఆటంకాలు ఏర్పడుతున్నాయి. దీంతో ఆదివారం నాటికి చమురు ధరలు ఏకంగా బ్యారెల్‌కు 100 డాలర్ల మార్క్‌ను దాటాయి. గత మూడున్నరేళ్ల కాలంలో చమురు ధరలు ఈ స్థాయికి చేరడం ఇదే ప్రథమం.ఇంధన ధరల పెరుగుదలపై అమెరికా ఇంధన శాఖ మంత్రి క్రిస్ రైట్ స్పందిస్తూ.. గ్యాస్ స్టేషన్ల వద్ద అమెరికన్లకు ఈ ధరల భారం మరికొన్ని 'వారాల పాటు' తప్పకపోవచ్చని అంగీకరించారు. అయితే, ఈ ఇబ్బంది నెలల తరబడి ఉండబోదని, కొద్ది వారాల్లోనే పరిస్థితులు చక్కబడతాయని ప్రజలకు భరోసా ఇచ్చారు.

72 గంటల కాల్పుల విరమణ ప్రకటించాలి

ప్రతినిధి డాక్టర్ అబ్దుల్ హకీమ్ ఇలైహితో మధ్యాహ్నం భేటీ అయిన ఆయన, ప్రస్తుతం ప్రపంచ దేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్తతలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా డాక్టర్ కేఏ పాల్ మాట్లాడుతూ.. మధ్యప్రాచ్యంలో నెలకొన్న యుద్ధ మేఘాలు ప్రపంచ శాంతికి విఘాతం కలిగిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే 72 గంటల పాటు కాల్పుల విరమణ ప్రకటించాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఇజ్రాయెల్ ప్రధాని బెన్యామిన్ నెతన్యాహు, ఇరాన్ అధ్యక్షుడికి ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ విరామం చర్చల ద్వారా శాశ్వత పరిష్కారాన్ని కనుగొనేందుకు మార్గం సుగమం చేస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.యుద్ధాన్ని నివారించి, ప్రపంచాన్ని అస్థిరత నుంచి కాపాడేందుకు తాను ఫిబ్రవరి 5, 2026 నుంచి అలుపెరగకుండా శ్రమిస్తున్నట్లు పాల్ పేర్కొన్నారు. ఈ క్రమంలోనే అమెరికాతో పాటు పలు అంతర్జాతీయ వేదికలపై అగ్రనేతలను కలిసి దౌత్యపరమైన చర్చలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతున్నట్లు తెలిపారు. 'శాంతిని స్థాపించే వారు ధన్యులు. ప్రపంచానికి శాంతిని పొందే అవకాశం ఇవ్వండి' అంటూ డాక్టర్ కేఏ పాల్ అంతర్జాతీయ సమాజానికి పిలుపునిచ్చారు. ఇరాన్, ఇజ్రాయెల్, అమెరికా మధ్య చారిత్రాత్మక శాంతి చర్చలు జరగాలని, అందుకు దౌత్యమే ఏకైక మార్గమని ఆయన స్పష్టం చేశారు. ఈ వివరాలను ఆదివారం ఆయన తన సోషల్ మీడియా ఎక్స్ వేదికగా పంచుకున్నారు.

భారత్, చైనాల మైత్రీ కాపాడుకోవాలి

అభివృద్ధిపై దృష్టి సారించాలని అన్నారు. ఆదివారం బీజింగ్‌లో జరిగిన వార్షిక రాజకీయ సమావేశాల ('టూ సెషన్స్') సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. భారత్, చైనా దేశాలు ప్రత్యర్థుల్లా కాకుండా కలిసి ఉండాలని మంత్రి కీలక వ్యాఖ్యలు చేశారు. ఒకరికొకరు ముప్పు అని భావించకుండా, అభివృద్ధికి తోడ్పడే అవకాశంగా చూడాలని వెల్లడించారు. 2024 నుంచే కజాన్ వేదికగా మోదీ, అధ్యక్షుడు జిన్‌పింగ్‌ల సమావేశం అనంతరం రెండు దేశాల మధ్య సంబంధాల్లో కొత్త అధ్యాయం మొదలైందని వివరించారు.పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధ వాతావరణంపై స్పందించారు. 'పిడికిలి బలంగా ఉన్నంత మాత్రాన అది న్యాయం అనిపించుకోదు.. ప్రపంచం మళ్లీ అడవి చట్టం (ఘిఖ శిటొ్‌ష్రవ జీబఅశ్రీవ) వైపు వెళ్లకూడదు' అని ఆయన స్పష్టం చేశారు. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ జరిపిన దాడుల వల్ల మొదలైన ఈ యుద్ధం అసలు జరిగి ఉండకూడదని వాంగ్ యీ అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా ఇరాన్ అత్యున్నత నేత ఆయతుల్లా అలీ ఖమేనీ మృతికి దారి తీసిన పరిణామాలను చైనా ఇదివరకే తీవ్రంగా ఖండించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అమెరికా తన మొండి వైఖరిని వీడి, బీజింగ్‌తో ఉన్న విభేదాలను చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు.అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ తిరిగి బాధ్యతలు చేపట్టిన తర్వాత ఇరు దేశాల మధ్య సంబంధాలు మరింత క్షీణించాయని వాంగ్ యీ పేర్కొన్నారు. వాణిజ్య యుద్ధం, పరస్పరం సుంకాల విధింపు వంటి చర్యలు ఉద్రిక్తతలను పెంచాయని విమర్శించారు. 'ఈ ఏడాది చైనా-అమెరికా సంబంధాలకు అత్యంత కీలకం. ఇరు దేశాలు పరస్పర విభేదాలను పక్కనపెట్టి, సరైన వాతావరణంలో సంబంధాలను మెరుగు పరుచుకోవాలి' అని ఆయన పిలుపునిచ్చారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెట్టి ఈవీ స్కూటర్ల హామీలా?

మాట మారుస్తున్నారని దుయ్యబట్టారు. కాలేజీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు ఇంకా పెండింగ్ లోనే ఉన్నాయి. కానీ సీఎం మాత్రం ఉచిత ఈవీ స్కూటర్లు ఇస్తామని ప్రామిస్ చేస్తున్నారని నిలదీశారు. అలాగే పేదలు, దళిత, గిరిజనులుక ఇవ్వడానికి భూములు లేవని చెబుతున్న అదే రేవంత్ రెడ్డి జర్నలిస్టులకు, మూసీ బాధితులకు భూములు ఇస్తామని చెబుతున్నారు. పెన్షన్లు చెల్లించడానికి ప్రభుత్వం వద్ద డబ్బులు లేవని చెబుతూనే ఓవైసీ ఒక్క పిలుపునిస్తే మూసీ ప్రాజెక్టు కోసం వేల కోట్లు ఏర్పాటు చేస్తున్నారని దుయ్యబట్టారు. అయితే ఒక విషయం మాత్రం వాస్తవం. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత దోమల బెడత పెరిగిందని ప్రజలు చెబుతున్నారు. మన పని మనం చేసుకుంటున్నా దోమల మాదిరిగా కాంగ్రెస్ ఎక్కడినుంచో వచ్చి ప్రజలను ఇబ్బంది పెడుతోందని విమర్శించారు.కాగా నిన్న ప్రజా భవన్ అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని జర్నలిస్టులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టులకు ఫ్యూచర్ సిటీలో ఇండ్ల స్థలాలు ఇస్తామన్నారు. అలాగే కాలేజీలకు వెళ్లే ఆడపిల్లలకు ఈవీ స్కూటీలు త్వరలో అందిస్తామని ప్రకటించారు.మూసీ నిర్వాసితులైన మధుపార్క్ అపార్ట్ మెంట్ వాసులకు నష్టం జరగకుండా ప్రత్యామ్నాయంగా భూమి, భవన నిర్మాణాలకు నిధులు ఏర్పాటు చేస్తామని చెప్పారు. అయితే ఇటీవల పలు వేదికలపై సీఎం మాట్లాడుతూ పంచిపెట్టేందుకు ప్రభుత్వం వద్ద భూములు లేవని చెప్పారు.

ప్రతిపక్షాలకు ప్రాధాన్యత ఇవ్వట్లేదు..

రెండో విడత బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కాబోతున్నాయని అన్నారు. ప్రతిపక్ష పార్టీల ఎంపీలను, లోక్ సభ ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని మాట్లాడనీయకుండా స్పీకర్ అడ్డుకుంటున్నారని ఆరోపించారు. బీజేపీ ఎంపీలు, ఎన్డీఏ ఎంపీలకు లోక్ సభ స్పీకర్ ప్రాధాన్యత ఇస్తున్నారని తీవ్ర విమర్శలు చేశారు. స్పీకర్ అనే వ్యక్తి లోక్ సభలో ఉన్న అందరికీ మాట్లాడే అవకాశం ఇవ్వాలని హితవు పలికారు. 18 వ లోక్ సభలో ప్రతిపక్షాలకు ప్రాధాన్యత ఇవ్వడం లేదని ఆరోపించారు. రాహుల్ గాంధీ మాట్లాడే ప్రతి సారి డిస్టర్బ్ చేస్తున్నారని అన్నారు. నిశికాంత్ ధూబే, అనురాగ్ ఠాకూర్ లాంటి వాళ్లకు అవసరం లేకపోయినా మైక్ ఇస్తున్నారని ఆవేదన చెందారు. దేశంలో ఉన్న ప్రజలకు తప్పుడు సంకేతాలు ఇచ్చే విధంగా లోక్ సభను నడుపుతున్నారని మండిపడ్డారు. మహిళా ఎంపీలు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీపై దాడి చేయాలని చూశారని తప్పుడు స్టేట్మెంట్ ఇచ్చారన్నారు.

ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో సైదాపూర్ రోల్ మోడల్ గా నిలవాలి

రోల్ మోడల్ గా నిలవాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపు నిచ్చారు.పరిసరాల పరిశుభ్రతతో పాటు మండల సమస్యల పరిష్కారానికి అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసికట్టుగా పని చేయాలని సూచించారు. కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండల కేంద్రంలోని విశాల పరపతి సహకార సంఘం ఫంక్షన్ హాల్ లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక మండల స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న అన్ని సమస్యలను సమగ్రంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. మార్చి 6 నుంచి జూన్ 12 వరకు 99 రోజుల కార్యాచరణలో భాగంగా పది ముఖ్య అంశాలపై దృష్టి సారించి ప్రజల సమస్యలకు పరిష్కారం చూపాలని సూచించారు.గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వడంతో పాటు పెండింగ్ ఫైళ్లను త్వరితగతిన పరిష్కరించాలని సర్పంచ్‌లు, పంచాయతీ సెక్రటరీలకు ఆదేశించారు. మహిళా సంఘాల సమన్వయంతో వ్యర్థాల సేకరణ చేపట్టి, ఉపయోగం లేకుండా పడిపోయిన టీవీలు, ఫ్రిజ్‌లు, వాషింగ్ మెషీన్లు వంటి ఎలక్ట్రానిక్ వస్తువులను రీసైక్లింగ్‌కు పంపించాలని తెలిపారు. ప్రతి గ్రామంలో ప్రతి వ్యక్తికి వైద్య పరీక్షలు నిర్వహించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని మంత్రి వెల్లడించారు. మండలానికి ఒక మెడికల్ కాలేజీని దత్తతగా ఇచ్చినట్లు పేర్కొంటూ అవసరమైతే హైదరాబాద్‌లో చికిత్స అందించే ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. రవాణా శాఖ ఆధ్వర్యంలో రహదారి భద్రతపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తోందని పేర్కొన్నారు.

తక్కువ ధరకే నాణ్యమైన విద్యుత్

రెండో దశ థర్మల్ పవర్ ప్రాజెక్టుతో విద్యుత్ కొనుగోలు ఒప్పందం చేసుకోవాలని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు.ఈ మేరకు సోమవారం ఆయన ముఖ్యమంత్రికి ఒక లేఖ రాశారు. రామగుండంలో ఎన్టీపీసీ ఏర్పాటు చేయాల్సిన 4,000 మెగావాట్ల ప్రాజెక్టులో భాగంగా ఇప్పటికే మొదటి దశ పూర్తి కావడమే కాకుండా, 2023లోనే ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ దీనిని జాతికి అంకితం చేశారని కిషన్ రెడ్డి గుర్తు చేశారు. ఇప్పుడు రెండో దశలో భాగంగా 3శ800 (2,400) మెగావాట్ల సామర్థ్యం గల మూడు యూనిట్లను ఎన్టీపీసీ చేపట్టనుందని, ఇందులో ఉత్పత్తి అయ్యే విద్యుత్తులో 85 శాతాన్ని కేవలం తెలంగాణకే సరఫరా చేయనున్నట్లు ఆయన వివరించారు.రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ రోజురోజుకూ పెరుగుతోందని కిషన్ రెడ్డి లేఖలో పేర్కొన్నారు. మార్చి 3, 2026న రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 18,139 మెగావాట్ల గరిష్ట డిమాండ్ నమోదైందని ఆయన గుర్తు చేశారు. అత్యాధునిక 'అల్ట్రా సూపర్ క్రిటికల్' సాంకేతికతతో ఎన్టీపీసీ తక్కువ ఖర్చుతో విద్యుత్ ఉత్పత్తి చేస్తుందని, గతంలో స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి కూడా ఈ ప్రాజెక్టు పనితీరును ప్రశంసించారని కిషన్ రెడ్డి గుర్తు చేశారు. బొగ్గు సమీకరణలో ఎన్టీపీసీకి తగిన స్వేచ్ఛనిస్తే, మరింత తక్కువ ధరకు నాణ్యమైన విద్యుత్తును అందించడం సాధ్యమవుతుందని, దీనివల్ల ప్రభుత్వానికి, ప్రజలకు ఇద్దరికీ ఆర్థికంగా లబ్ధి చేకూరుతుంది.. అని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే ఇతర దక్షిణాది రాష్ట్రాలు ఎన్టీపీసీతో ఒప్పందాలు చేసుకుంటున్నాయని, తెలంగాణ కూడా వేగంగా స్పందించి విద్యుత్ కొనుగోలు ఒప్పందం చేసుకోవాలని, ఈ విషయంలో ముఖ్యమంత్రి వ్యక్తిగత చొరవ తీసుకోవాలని కిషన్ రెడ్డి తన లేఖలో పేర్కొన్నారు.

గచ్చిబౌలి స్టేడియంను అంతర్జాతీయ ప్రమాణాలతో పునర్నిర్మించాలి

ప్రధానంగా గచ్చిబౌలి స్టేడియంను అంతర్జాతీయ ప్రమాణాలతో పునర్నిర్మించాలని సీఎం సూచించారు. అక్కడ ఇండోర్, అవుట్‌డోర్ స్టేడియాలతో పాటు యూనివర్సిటీ కాంప్లెక్స్, అత్యాధునిక హాస్టల్ భవనాలు, వివిధ క్రీడల శిక్షణా కేంద్రాలను అభివృద్ధి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. దీనికి సంబంధించి పలు ఆర్కిటెక్చర్ నమూనాలను పరిశీలించిన ఆయన, భవిష్యత్తులో ఒలింపిక్స్, కామన్వెల్త్ క్రీడలకు తెలంగాణ ఆతిథ్యం ఇచ్చేలా మౌలిక సదుపాయాలు ఉండాలని స్పష్టం చేశారు.కేవలం గచ్చిబౌలి మాత్రమే కాకుండా, హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియం, కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియం, సరూర్ నగర్ ఇండోర్ స్టేడియాలను కూడా ఆధునికీకరించాలని నిర్ణయించారు. ఈ సమీక్షా సమావేశంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వాకిటి శ్రీహరి సహా పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. తెలంగాణ క్రీడాకారుల ప్రతిభను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లడమే ఈ స్పోర్ట్స్ యూనివర్సిటీ ప్రధాన ఉద్దేశమని ప్రభుత్వం వెల్లడించింది.ఒలింపిక్స్‌లో ప్రతిభ కనబర్చేలా క్రీడాకారులకు శిక్షణ ఇవ్వడానికి అవసరమైన అన్ని వసతులతో స్పోర్ట్స్ యూనివర్సిటీని సిద్ధం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.జూబ్లీహిల్స్ లోని తన నివాసంలో ఉన్నతాధికారులతో సీఎం రేవంత్ రెడ్డి క్రీడాశాఖపై సమీక్ష నిర్వహించారు. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీలో సౌకర్యాల కల్పన, అంతర్జాతీయ ప్రమాణాలతో అన్ని రకాల క్రీడలకు మైదానాల ఏర్పాటుపై చర్చించారు. గచ్చిబౌలి ఔట్?డోర్ స్టేడియాన్ని పునర్నిర్మించి ఆధునీకరించడంతో పాటు ఇండోర్ స్టేడియం, యూనివర్సిటీ కాంప్లెక్స్, హాస్టల్ భవనాలు, వివిధ క్రీడల కోసం మైదానాలు ఇతర శిక్షణా సదుపాయాలను స్టేడియం ప్రాంగణంలో అభివృద్ధి చేయాలని సూచించారు. ప్రతిపాదిత నిర్మాణాలకు సంబంధించిన పలు ఆర్కిటెక్చర్ నమూనాలను సీఎం పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు.అదేవిధంగా భవిష్యత్తులో ఒలింపిక్స్, కామన్వెల్త్ వంటి అంతర్జాతీయ క్రీడా ఈవెంట్లకు తెలంగాణను వేదికగా నిలిపేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని, ఒలింపిక్స్‌లో తెలంగాణ క్రీడాకారుల ప్రతిభను మరింత బలోపేతం చేయాలని అధికారులకు ఆదేశించారు. కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియం, ఎల్?బీ స్టేటియం, సరూర్ నగర్ ఇండోర్ స్టేటియంలను భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ఆధునీకరించాలని సీఎం సూచించారు. ఈ సమావేశంలో మంత్రులు వాకాటి శ్రీహరి , పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సీఎం మాజీ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనా రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు, సీఎంవో ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్ రాజు, శేషాద్రి, స్పోర్ట్స్ అథారిటీ మేనేజింగ్ డైరెక్టర్ సోని బాలాదేవి, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ డా.జి.కిషోర్ తదితరులు పాల్గొన్నారు.హైదరాబాద్ మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టులో భాగంగా నది పరివాహక ప్రాంతాన్ని నైట్ ఎకానమీ కొనసాగే విధంగా అభివృద్ధి చేయడం ద్వారా ఈ ప్రాంతంలోని యువకులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.హైదరాబాద్ శివరాంపల్లిలో పునరుద్ధరించి అత్యంత సుందరంగా తీర్చిదిద్దిన బుమ్-రుక్న్-ఉద్-దౌలా చెరువును ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంపీలు అసదుద్దీన్ ఒవైసీ, అనిల్ కుమార్ యాదవ్‌తో పాటు ప్రజా ప్రతినిధులు, ఉన్నధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి స్థానికులను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రజలకు అద్భుతమైన సంస్కృతిని అందించడానికి బుమ్-రుక్న్-ఉద్-దౌలా చెరువును పూర్తిస్థాయిలో పునరుద్ధరించామని చెప్పారు. హైదరాబాద్‌లో చెరువులను పునరుద్ధరించిన ప్రాంతాల్లో నైట్ ఎకానమీ కొనసాగే విధంగా స్టాల్స్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. "స్థానిక పౌరులకు మంచి వాతావరణం కల్పించాం. ఇక్కడ ఆడబిడ్డలు స్వేచ్ఛగా ఉదయం, సాయంత్రం సమయాల్లో వాకింగ్ చేసుకోవడానికి ఇక్కడ లేక్ పోలీసింగ్ వ్యవస్థను ఏర్పాటు చేస్తాం. అలాగే, ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి ఈ లేక్స్ వద్ద స్టాల్స్ పెట్టి స్థానికులు పాలు, పండ్లు, కూరగాయలు పరిశుభ్రమైన వాతావరణంలో అమ్ముకోవడానికి వీలు కల్పిస్తాం. 99 రోజుల 'ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక'లో భాగంగా హైదరాబాద్‌లో అనేక కార్యక్రమాలు చేపట్టాం. ఒకప్పుడు హైదరాబాద్ రాక్స్, లేక్స్‌తో ప్రపంచంలోనే సుందరమైన నగరంగా ఉండింది. ఈ నగరం మనది. దీన్ని రక్షించుకోవలసిన బాధ్యత కూడా అందరిపైన ఉంది. ఈ మహానగరానికి పూర్వ వైభవం తీసుకురావాలన్న సంకల్పంతో ఆక్రమణలకు గురైన చెరువులు, నాలాలను తొలగించే కార్యక్రమం చేపట్టాం. ఇది ఓల్డ్ సిటీ కాదు. ఒరిజినల్ సిటీ. ఈ సిటీని అభివృద్ధి చేయడానికి అనేక ప్రాజెక్టులు చేపట్టాం. రెండు రోజుల కిందట కొత్వాల్ గూడ ఎకో పార్క్‌ను ప్రారంభించుకున్నాం. సాధ్యమైన తొందరగా మెట్రో విస్తరణ పనులను పూర్తి చేస్తాం. మిరాలం ట్యాంక్ బ్రిడ్జి పనులు ప్రారంభమయ్యాయి. పక్కనే హైకోర్టు నూతన భవన నిర్మాణం సాగుతోంది. ఉస్మానియా ఆసుపత్రిని నిర్మిస్తున్నాం.హైదరాబాద్ అత్యంత పురాతన, ప్రాముఖ్యత కలిగిన నగరం. ఆ ప్రాభవం కోల్పోయే ప్రమాదం ఉంది. దీన్ని ఒక సుందరమైన నగరంగా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో పనిచేస్తున్నాం. బతుకమ్మ కుంటను అభివృద్ధి చేశాం. ఏడాది కిందట బుమ్-రుక్న్-ఉద్-దౌలా చెరువు ఎలా ఉంది. ఇప్పుడేలా ఉంది. ఈ ఒరిజినల్ సిటీని అభివృద్ధి చేయడానికి అవసరమైన నిధులు మంజూరు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ప్రస్తుతం కొనసాగుతున్న పనులను చూడండి. ఆ పనులను చూసి ప్రభుత్వానికి మద్దతుగా నిలవండి... అని ముఖ్యమంత్రి ముస్లిం సోదర సోదరీమణులకు ఈ సందర్భంగా రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.భావితరాల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని కీలక నిర్ణయాలు తీసుకున్నామన్నారు.రాష్ట్ర విభజన కష్టాలకు తోడు, గత పాలకుల విధ్వంస పాలన వల్ల తీవ్రంగా నష్టపోయిన ఆంధ్రప్రదేశ్‌ను ఇప్పుడు ఇటుక ఇటుక పేర్చి పునర్నిర్మాణం చేసుకోవాల్సి వస్తోందని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎన్డీయే కూటమి పక్షాలన్నీ పూర్తి సఖ్యతతో ఉన్నాయని, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ప్రధాని నరేంద్ర మోదీ సంపూర్ణ సహకారంతో రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్నామని వివరించారు. గత ఎన్నికల్లో కూటమి నిలబెట్టిన అభ్యర్థుల్లో 94 శాతం మందిని ప్రజలు గెలిపించారని, ఇది తమపై జనం పెట్టుకున్న నమ్మకానికి నిదర్శనమని చంద్రబాబు పేర్కొన్నారు. ఈ ఆర్థిక సంవత్సరానికి రూ.3.32 లక్షల కోట్లతో బడ్జెట్‌ను ప్రవేశపెట్టి, అభివృద్ధి, సంక్షేమాలను సమన్వయం చేస్తున్నామన్నారు .ప్రతిపక్షం తీరుపై సీఎం తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ప్రతిపక్ష హోదా ఇస్తేనే సభకు వస్తామని చెప్పడం రాజ్యాంగ విరుద్ధమని, ప్రజలు ఓట్లు వేస్తేనే అధికారం లేదా ప్రతిపక్ష హోదా వస్తాయని హితవు పలికారు.

రైతుబంధు ఎగ్గొట్టి.. రాహుల్ బంధు ఇస్తున్నారు!

సిరిసిల్లలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, కేసీఆర్ హయాంలో డిసెంబర్ నెలలో రైతుబంధు పడేదని, కానీ ఇప్పుడు కోతల సమయం వచ్చినా కాంగ్రెస్ ప్రభుత్వం వేయలేదని విమర్శించారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాలనలో రైతుబంధును నిలిపివేసి 'రాహుల్ బంధు' పేరుతో కొత్త పథకం తెచ్చారని ఎద్దేవా చేశారు. తన పదవిని కాపాడుకోవడం కోసం రేవంత్ రాహుల్ బంధు పథకం కింద గాంధీ కుటుంబానికి వెయ్యి కోట్ల రూపాయలు ఇస్తున్నాడని ఆరోపించారు. అందుకే కేసీఆర్ ముందే చెప్పారని, ఆలోచించి జాగ్రత్తగా ఓటు వేయాలని సూచించారని తెలిపారు. రేవంత్ రెడ్డి మూడుసార్లు రైతుబంధును ఎగ్గొట్టారని విమర్శించారు."నేను రుణమాఫీ చేశానని అనుకుంటున్నా, రైతుబంధు వేశానని అనుకుంటున్నా" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల అన్నారని, అసలు ఆయన ముఖ్యమంత్రేనా అని నిలదీశారు. మరి ముఖ్యమంత్రిగా మీరెందుకు ఉన్నారని ప్రశ్నించారు. రైతుబంధు వేస్తే, రుణమాఫీ ఇస్తే మీకు తెలియకుండా ఉండటమేమిటని అన్నారు. హైదరాబాద్‌లో దోమలు బాగా పెరిగిపోయాయని, కానీ నగరంలో చెత్తను మాత్రం తీయడం లేదని విమర్శించారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో రైతులకు అందాల్సిన 'రైతుబంధు'ను నిలిపివేసి, ఢిల్లీలోని గాంధీ కుటుంబం కోసం 'రాహుల్ బంధు' పథకాన్ని అమలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు.సిరిసిల్లలో జరిగిన ఒక కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన పదవిని కాపాడుకోవడం కోసమే 'రాహుల్ బంధు' పేరుతో ఏటా వెయ్యి కోట్ల రూపాయలను గాంధీ కుటుంబానికి సమర్పిస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. "కేసీఆర్ హయాంలో డిసెంబర్ నెల రాగానే రైతుల ఖాతాల్లో రైతుబంధు నిధులు జమయ్యేవి. కానీ ఇప్పుడు కోతల సమయం వచ్చినా కాంగ్రెస్ సర్కార్ పైసా విదల్చలేదు. రేవంత్ రెడ్డి ఇప్పటికే మూడుసార్లు రైతుబంధును ఎగ్గొట్టి రైతులను వంచించారు" అని మండిపడ్డారు.ఇటీవల రుణమాఫీ, రైతుబంధుపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను కేటీఆర్ తప్పుబట్టారు. "నేను రుణమాఫీ చేశానని అనుకుంటున్నా.. రైతుబంధు వేశానని అనుకుంటున్నా అని సీఎం అనడం విడ్డూరంగా ఉంది. అసలు మీరు ముఖ్యమంత్రేనా? నిధులు విడుదల చేస్తే మీకు తెలియకుండా ఉంటుందా?" అని నిలదీశారు. బాధ్యతారాహిత్యంగా మాట్లాడే రేవంత్ రెడ్డి సీఎంగా ఉండటానికి అనర్హుడని ధ్వజమెత్తారు.రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో కనీస సౌకర్యాలు కరువయ్యాయని కేటీఆర్ విమర్శించారు. నగరంలో దోమలు విపరీతంగా పెరిగిపోయాయని, చెత్త సేకరణ కూడా సరిగ్గా జరగడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ ముందే చెప్పారని, ఆలోచించి ఓటు వేయకపోతే ఇలాంటి ఇబ్బందులే ఎదురవుతాయని ప్రజలకు గుర్తుచేశారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కొత్తగా రాహుల్ బంధు పథకం తెచ్చాడంటూ ఎద్దేవా చేశారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. రైతుబంధు పథఖం బంద్ చేసి.. కొత్తగా రాహుల్ బంధు పథకం తెచ్చిండు అంటూ సెటైర్లు వేశారు. సంవత్సరానికి వెయ్యి కోట్ల రూపాయిలు రాహుల్ గాంధీకి పంపించడమే రాహుల్ బంధు పథకం అంటూ విమర్శించారు. మున్సిపల్ ఎన్నికల్లో గెలిచిన కౌన్సిలర్లను సిరిసిల్లలో కేటీఆర్ ఘనంగా సన్మానించారు. దీనిలో భాగంగా కేటీఆర్ మాట్లాడుతూ.. కేసీఆర్ హయాంలో నాట్లు వేసే టైమ్‌లోన రైతుబంధు పడుతూ ఉండేదని, ఇప్పుడు మాత్రం ఆ పరిస్థితి లేదన్నారు. ఇప్పటివరకూ ఎవరికైనా రైతుబంధు పడిందా? అంటూ అక్కడున్నవారిని ఉద్దేశించి ప్రశ్నించారు. సంవత్సరానికి వేయి కోట్లు కట్టి పదవి కాపాడుకుంటుండు. ఖమ్మం వెలుగుమట్లలో వెయ్యి ఇళ్లు కూల్చిండు.మహబూబ్‌నగర్‌లో దివ్యాంగుల ఇళ్ళు కూల్చారు. సీఎం సొంత ఇల్లు కొడంగల్ కోస్గిలో రెడ్డికుంటలో కట్టుకున్నాడు. రేవంత్ అన్న తిరుపతి రెడ్డి ఇల్లు దుర్గం చెరువులో ఉంది. 6 గారంటీలు నూరు రోజుల్లో అమలు చేస్తా అన్నాడు.. వెయ్యి రోజులు కావస్తున్నా అమలు చేయలేదు. అనాడు మూడో పంటకు రైతుబంధు వేయాలన్నారు.. ఇవాళ మూడో నెల వచ్చినా రైతుబంధు వేయడంలేదు. ఆడపిల్ల పెళ్ళికి కళ్యాణ లక్ష్మీ కింద లక్ష రూపాయలతోపాటు తులం బంగారం ఇస్తా అన్నారు. పంట పంటకు బోనస్ ఇస్తా అన్నారు. అత్తలకు 4 వేలు కోడలు 2,500 ఇస్తా అన్నాడు ఇప్పటి వరకు ఇచ్చిండా..?'అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు కేటీఆర్.

పేదల పక్షాన నిలబడి ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తాం

కన్నీరు పెట్టుకుంటున్న మహిళలను చూసి ఆమె చలించిపోయారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. ఆడబిడ్డల దుఃఖం, వారి కన్నీళ్లు ప్రభుత్వానికి మంచిది కాదని హెచ్చరించారు."నేను టూరిస్ట్‌ను కాదు. మీ సమస్యకు పరిష్కారం చూపేవరకూ ఇక్కడే ఉండి పోరాడతా" అని కవిత బాధితులకు భరోసా ఇచ్చారు. జిల్లా కలెక్టర్, మంత్రులు తక్షణమే వెలుగుమట్లకు వచ్చి బాధితులతో మాట్లాడి, వారి సమస్యలకు పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. పేదల ఇళ్లపై బుల్డోజర్లు పంపడం అన్యాయమని మండిపడ్డారు. కొన్ని రాజకీయ పార్టీలు ఈ దుఃఖాన్ని కూడా రాజకీయం కోసం వాడుకుంటున్నాయని ఆమె ఆరోపించారు.గతంలో బీఆర్ఎస్ వాళ్లు కూడా ఇళ్లు కూల్చడానికి ప్రయత్నాలు చేశారని కవిత అన్నారు. ఎక్కడైతే ఇళ్లు కూల్చివేశారో అక్కడే తిరిగి స్థలాలు ఇచ్చి, ప్రభుత్వమే ఇళ్లు నిర్మించి ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. బాధితులకు న్యాయం జరిగే వరకు, సమస్యకు శాశ్వత పరిష్కారం దొరికేంత వరకు ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తానని కవిత స్పష్టం చేశారు.పెద్దకులం, చిన్నకులమంటూ ఏదీ లేదని మహిళలందరిదీ ఒకే కులమని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. ఏ ఇంట్లో పుట్టినా సరే వారిపై వివక్ష ఉంటుందని అన్నారు. తెలంగాణ జాగృతి కార్యాలయంలో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకల్లో ఆమె పాల్గొన్నారు. 'గివ్ హర్ స్పేస్' పేరిట పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, 'స్టాండ్ విత్ హర్' కాదు, 'గివ్ హర్ స్పేస్' జాగృతి నినాదమని వెల్లడించారు.కేవలం మహిళా దినోత్సవం రోజే కాదని, ప్రతిరోజు మహిళని గౌరవించాలని ఆమె సూచించారు. మహిళను తండ్రి, భర్త, అన్న ఇలా అందరూ తక్కువగానే చూస్తారని ఆవేదన వ్యక్తం చేశారు.మహిళలు లేకుండా తెలంగాణ ఉద్యమమే లేదని ఆమె పేర్కొన్నారు. సామాజిక తెలంగాణ సాధనలోనూ వారి పాత్ర కీలకమని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మహిళలపై నేరాలు పెరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు. మహిళలకు 33 శాతం సీట్ల రిజర్వేషన్ సాధనతో జాగృతి చరిత్ర సృష్టించిందని అన్నారు.విద్యార్థినిల నీతివంతమైన ప్రవర్తన ఆదర్శనీయమని ప్రశంసించారు. విద్యార్థినిల నిజాయితీ విద్యాశాఖ గౌరవాన్ని మరింత ఇనుమడింపజేసిందన్నారు. 'నిజాయితీలో మా పిల్లలు బంగారం' అని మంత్రి లోకేశ్ అన్నారు.తిరుపతి జిల్లా వెంకటగిరి జెడ్పీ గర్ల్స్ హైస్కూల్‌లో చదువుతున్న విద్యార్థినిలు తమ నిజాయితీతో ఆదర్శంగా నిలిచారు. ఎటువంటి ఆలోచన లేకుండా 8వ తరగతి విద్యార్థినిలు బి. గురుప్రియ, బి. గీతిక, ఎం. గీతిక, 6వ తరగతి చదువుతున్న పద్మశ్రీ, 7వ తరగతి విద్యార్థిని హేమలతలు వెంటనే పర్స్‌ను తీసుకుని సమీపంలోని పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఎస్ఐ స్వరూపకు అందజేశారు.పోలీసుల నుంచి అభినందనలు అందుకున్న తర్వాత విద్యార్థినిలు బస్ స్టాప్ వద్దకు వచ్చారు. అక్కడ ఓ మహిళ ఆ పర్సు వెతుకుతూ పిల్లలను అడిగింది.

ఒక దళితురాలిని అవమానించిన ఆ పార్టీని బెంగాల్ ప్రజలు క్షమించబోరు

'వికసిత్ ఢిల్లీ' నిర్మాణంలో భాగంగా రెండు మెట్రో కారిడార్ల సహా దాదాపు రూ.33,500 కోట్ల అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మాట్లాడారు. బెంగాల్‌లో రాష్ట్రపతి ముర్ము పాల్గొన్న సంతాల్ గిరిజన సదస్సును తృణమూల్ బహిష్కరించిందని ఆరోపించారు.ఇది రాజ్యాంగానికి, దేశ ఆడబిడ్డలకు జరిగిన ఘోర అవమానమన్నారు. తృణమూల్ ను దేశ ప్రజలు, గిరిజన సమాజం, మహిళలు ఏనాటికీ క్షమించరన్నారు. అహంకారపూరిత రాజకీయాలను ప్రజలు కచ్చితంగా తిప్పికొడతారని చెప్పారు. ఢిల్లీ అభివృద్ధి ఒక నగరానికి పరిమితం కాదని, దేశ ప్రతిష్టతో ముడిపడి ఉందని మోదీ ఉద్ఘాటించారు. ఢిల్లీ మెట్రో రైలు నెట్‌వర్క్‌ను రికార్డు స్థాయిలో 375 కిలోమీటర్లకు విస్తరిస్తున్నామని వెల్లడించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని భారత నారీ శక్తిని ప్రధాని మోదీ ప్రశంసించారు. రాజకీయాలు, సైన్స్, క్రీడలు తదితర రంగాల్లో మహిళలు నూతన శక్తితో ముందుకు సాగుతున్నారని మోదీ కొనియాడారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మును పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం అవమానించడం నిజంగా సిగ్గుచేటు అని ప్రధాని నరేంద్ర మోదీ ధ్వజమెత్తారు. గతంలో ఇలాంటి పరిణామం ఇప్పుడూ జరగలేదని చెప్పారు. బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని హద్దులూ దాటేసిందని ధ్వజమెత్తారు. బెంగాల్‌లో రాష్ట్రపతి పాల్గొన్న సంథాల్ సదస్సు వేదికను రాష్ట్ర ప్రభుత్వం హఠాత్తుగా మార్చేసింది. ఈ విషయాన్ని ద్రౌపదీ ముర్ము తప్పుపట్టారు. తన అసంతృప్తిని వ్యక్తంచేశారు. అలాగే ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, ఆమె మంత్రివర్గ సభ్యులు కూడా తన పర్యటన సందర్భంగా హాజరు కాకపోవడాన్ని ముర్ము ఆక్షేపించారు. ఈ పరిణామాలపై మోదీ శనివారం 'ఎక్స్'లో స్పందించారు. రాష్ట్రపతి పదవి రాజకీయాలకు అతీతం అని గుర్తుచేశారు.ఆ పదవికి ఉన్న ప్రతిష్టను ఎల్లప్పుడూ గౌరవించాలన్నారు. బెంగాల్ ప్రభుత్వ చర్యతో ప్రజాస్వామ్యవాదులు, గిరిజనుల మనోభావాలు గాయపడ్డాయని ఆవేదన వ్యక్తంచేశారు. గిరిజన మహిళ అయిన ద్రౌపదీ ముర్ము ఆవేదన విని దేశ ప్రజల హృదయాలు బాధతో నిండిపోయాయని పేర్కొన్నారు. రాష్ట్రపతిని కించపర్చారని, దీనికి బెంగాల్ ప్రభుత్వమే బాధ్యత వహించాలని మోదీ తేలి?చచెప్పారు. బెంగాల్ ప్రభుత్వానికి, తృణమూల్ కాంగ్రెస్ పార్టీకి ఇకనైనా సద్బుద్ధి కలుగుతుందని ఆశిస్తున్నట్లు స్పష్టంచేశారు. సంథాల్ సంస్కృతిపై జరిగిన గొప్ప సదస్సును బెంగాల్ సర్కార్ తేలిగ్గా తీసుకోవడం దురదృష్టకరమని ప్రధానమంత్రి వెల్లడించారు. బీజేపీ సలహా మేరకే రాష్ట్రపతి ముర్ము నడుచుకుంటున్నారని బెంగాల్ సీఎం మమతా బెనర్జీ విమర్శించారు. మణిపూర్, ఛత్తీస్‌గఢ్‌లో గిరిజనులపై దాడులు జరిగితే ముర్ము ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. బెంగాల్‌లో గిరిజనుల సంక్షేమం కోసం ఎలాంటి చర్యలు చేపట్టలేదని రాష్ట్రపతి ఆరోపించడం దురదృష్టకరమని అన్నారు.

సింగరేణిలో రేవంత్ సర్కార్ లూటీ గుట్టు రట్టు!

రేవంత్‌రెడ్డి సర్కార్ చేసిన లూటీ ప్రయత్నం గుట్టు రట్టయిందని మాజీ మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. ఓ ఫైనాన్షియల్ బిడ్‌ను దేశంలో ఎక్కడా లేనివిధంగా ఏడుసార్లు ఎందుకు వాయిదా వేశారని తాము నిలదీయడంతో.. శ్రీరాంపూర్ ఓసీ-2 టెండర్ ఫైనాన్షియల్ బిడ్ల అసలు బాగోతం బయటపడిందని ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తమ డిమాండ్‌కు తలొగ్గి ఎట్టకేలకు సిండికేట్ ప్రమేయం లేకుండా పారదర్శకంగా బిడ్లు తెరిచేసరికి.. ఈ టెండర్ ఏకంగా మైనస్ 12 శాతానికి పూర్తయిందన్నారు. కొత్త నిబంధనలు తెచ్చాక సింగరేణిలో నమోదైన తొలి నెగెటివ్ బిడ్ ఇదేనని, సీఎం బావమరిది సృజన్‌రెడ్డి సిండికేట్‌ను బద్దలు కొడితే అసలైన పోటీ ఎలా ఉంటుందో, ధరలు ఎలా దిగివస్తాయో ఈ ఒక్క టెండర్ నిరూపించిందని అన్నారు. ఆన్‌లైన్ టెండర్ల పారదర్శకతను దెబ్బతీయడానికి సీఎం బావమరిది సృజన్‌రెడ్డి నేతృత్వంలో కావాలని 'సైట్ విజిట్ సర్టిఫికెట్' నిబంధన తెచ్చారని, దీంతో టెండర్ వేయకముందే ఎవరెవరు టెండర్ వేస్తున్నారో ముందుగానే తెలుసుకున్నారన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ నేతలపై మాజీ మంత్రి హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రైతుభరోసా ఇచ్చే ఉద్దేశం ఉందా? లేదా? అని ప్రశ్నించారు. పోలీసులు లేకుండా జనం దగ్గరకు ఎమ్మెల్యేలు, మంత్రులు వెళ్లగలరా?. కాళేశ్వరం కూలిందని చిల్లర మాటలు మాట్లాడుతారా అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు.మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు కరీంనగర్ జిల్లాలోని గంగాధర మండలం కొండన్నపల్లి వద్ద ఎండిపోయిన పంటలను శనివారం పరిశీలించారు. అనంతరం, హరీష్ మీడియాతో మాట్లాడుతూ..'మూడు పంటలకు రైతుభరోసా ఇవ్వాలన్న రేవంత్ రెడ్డి.. మూడు పంటలకూ డబ్బులు ఎగ్గొట్టాడు. ఇప్పుడు ఏ ముఖం పెట్టుకుని రైతుల దగ్గరకు పోతారు?. పోలీసులు లేకుండా జనం దగ్గరకు ఎమ్మెల్యేలు, మంత్రులు వెళ్లగలరా?. కాళేశ్వరం కూలిందని చిల్లర మాటలు మాట్లాడుతారా?.కాళేశ్వరం ప్రాజెక్టు వల్లే పంటలు పండుతున్నాయి. హైదరాబాద్‌కు తాగు నీరు కాళేశ్వరం నీళ్లే వెళ్తున్నాయి. రేవంత్ రెడ్డి.. ముందు చిల్లర వ్యాఖ్యలు బంద్ చేయండి. కాళేశ్వరం కూలిపోయింది అంటూ ఎన్నికల్లో అడ్డగోలు ఆరోపణలు చేస్తారా?. ప్రాజెక్ట్‌ను ఎండబెట్టాలని చూస్తున్నారా?. ఇప్పటికైనా మేడిగడ్డ పిల్లర్లకు రిపేర్ చేయించండి. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రెండేళ్లలో కనీసం పది వేల ఎకరాలకు నీరు ఇచ్చిందా అని ప్రశ్నించారు. ప్రభుత్వం ముమ్మర ప్రయత్నాలు చేస్తోందని అసెంబ్లీలో వెల్లడించారు. వట్టిచెరుకూరులో డిస్నీ ల్యాండ్ ఏర్పాటుపై ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు. ప్రస్తుతం డిస్నీ ల్యాండ్ వంటి భారీ థీమ్ పార్కులు ప్రపంచవ్యాప్తంగా కేవలం మెట్రో నగరాల్లో మాత్రమే అందుబాటులో ఉన్నాయని, మన రాష్ట్రంలో కూడా అటువంటి వసతుల కల్పనకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఈ సందర్భంగా ఆయన అసెంబ్లీలో పేర్కొన్నారు.పర్యాటక అభివృద్ధిలో భాగంగా ఇప్పటికే ప్రభుత్వం వండర్‌లా , ఇమేజికా వంటి ప్రముఖ జాతీయ, అంతర్జాతీయ సంస్థలతో సంప్రదింపులు జరుపుతోందని మంత్రి తెలిపారు. అయితే, డిస్నీ ల్యాండ్ వంటి భారీ ప్రాజెక్టులు రావాలంటే అక్కడికి వచ్చే పర్యాటకుల సంఖ్య, వారు ఖర్చు చేసే శక్తి వంటి అంశాలపై ఆధారపడి ఉంటాయని ఆయన వివరించారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు

విద్యార్థులు ఉపాధ్యాయులు అయిన వేళ

విద్యార్థులు చదువుని కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలి

వనపర్తి బ్యూరో **మార్చి 10 (హంస కలంన్యూస్):** వనపర్తి పట్టణంలో 8వ వార్డు శ్రీనివాసపురం లో ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ అనే కార్యక్రమంలో మంగళవారం విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తరగతులను నిర్వహించారు. ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఈ శాంభవి మాట్లాడుతూ ఈ కార్యక్రమం సాధారణంగా ఈ రోజున కొంతమంది విద్యార్థులను ఉపాధ్యాయులుగా ఎంపిక చేసి వారికి పాఠాలు బోధించే అవకాశం ఇచ్చాము . వారు బ్లాక్‌బోర్డ్ వద్ద నిలబడి తమ సహ విద్యార్థులకు పాఠాలను వివరంగా చెప్పడం ద్వారా ఉపాధ్యాయుల పాత్రను అనుభవిస్తారు. విద్యార్థులకు ఉపాధ్యాయుల కష్టం, బాధ్యతలు ఎంత గొప్పవో అర్థమవుతుంది. ఒక తరగతిని సక్రమంగా నిర్వహించడం, అందరికీ అర్థమయ్యేలా బోధించడం ఎంత కష్టమో వారు గ్రహిస్తారు. అలాగే విద్యార్థులలో మాట్లాడే నైపుణ్యం, నాయకత్వ గుణాలు, ఆత్మ విశ్వాసం కూడా పెరుగుతాయి. విద్యార్థులు చదువుని కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలన్నారు. విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ అనే కార్యక్రమం విద్యార్థులకు మంచి అనుభవాన్ని ఇస్తుంది. ఇది ఉపాధ్యాయుల పట్ల గౌరవాన్ని పెంచడమే కాకుండా విద్యార్థులలో బాధ్యతా భావాన్ని పెంపొందిస్తుంది.ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఎంఈఓ గుజ్జుల అఖిలేష్, హెడ్మాస్టర్ లక్కీ మాట్లాడుతూ ఇంత గొప్ప అవకాశం కల్పించినటువంటి మా ప్రధానోపాధ్యాయురాలికి ఉపాధ్యాయులందరికీ శిరస్సు వంచి పాదాభివందనాలు చేస్తున్నామన్నారు.16 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా పాఠాలు బోధించారు. పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థుల బోధనను చూసి సంతోషపడ్డారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ, విద్య యొక్క గొప్పతనం గురించి ఎంత చెప్పినా తక్కువే అన్నారు. ప్రతి విద్యార్థి దేశానికి, రాష్ట్రానికి పుట్టి పెరిగిన ప్రాంతానికి అమ్మ నాన్నలకు మంచి పేరు తేవాలన్నారు. చదువులో రాణించాలంటే కృషితో, పట్టుదలగా చదవాలన్నారు. విద్యార్థిని, విద్యార్థులు విద్య గొప్పతనం గురించి చెబుతూ, ఈరోజు పిల్లలు ఉపాధ్యాయులు అయినటువంటి వేళ చాలా సంతోషాన్ని ఇచ్చిందన్నారు. నేటి బాలలే రేపటి పౌరులు అన్నారు.రాబోయే రోజుల్లో ఉపాధ్యాయులుగా, డాక్టర్లుగా, ఇంజనీర్లుగా, కలెక్టర్లుగా తయారు చేసి నవ సమాజ నిర్మాణానికి వారిని పంపే గురువు బాధ్యత ఒక ఉపాధ్యాయుని పైనే ఉంటుంది అన్నారు. అలాంటి వృత్తిలో ఉన్నందుకు గర్వపడుతున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం. రాజేశ్వరి, టి. శ్వేత,విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

1/70 యాక్ట్ తుంగలో తొక్కుతూ అక్రమ వెంచర్లు...!

ఫ్లాట్ ఫర్ సేల్ అని బోర్డులతో మోసం చేస్తారు జాగ్రత్త

వెంచర్లకు ఎటువంటి అనుమతులు ఉండవు సెక్రటరీ

చుంచుపల్లి తండా పంచాయతీలో అక్రమ వెంచర్

అక్రమ వెంచర్ల దందా అధికారుల మౌనం ?

అనుమతులు లేని లేఅవుట్లతో సామాన్యులకు కుచ్చుటోపి

నిబంధనలు గాలికి.. అమాయక ప్రజలకు కుచ్చుటోపి

చుంచుపల్లి అధికారుల తీరుపై వెల్లువెత్తుతున్న విమర్శలు

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, **మార్చి 10 (హంస కలంన్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం, చుంచుపల్లి తండా గ్రామ పంచాయతీ పరిధిలో అక్రమ వెంచర్లు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. అనుమతులు ఉన్నాయ్ అంటూ అమాయక ప్రజలకు అంటగడుతున్న ప్లాట్లు. పైసా పైసా కూడా పెట్టుకుని పొంతంటే కల నెరవేర్చుకుందాం అనుకునే తరుణంలో రియల్ ఎస్టేట్ ముసుగులో అన్ని అనుమతులు ఉన్నాయ్ అంటూ నమ్మబలుకుతూ ప్లాట్లని అమ్మేస్తారు. ఇక అప్పటినుండి మొదలవుతాయి ప్లాట్ కొనుక్కున్న వారికి కష్టాలు. ఇల్లు కట్టుకుందామంటే అనుమతులు ఉండవు ఇంటి నెంబర్లు రావు. ఇదేంటని ప్రశ్నిస్తే తిరగబడతారు. 1/70 యాక్ట్ లో వెంచర్లు ఎవరు కొనుగోలు చేసిన నష్టపోతారని చుంచుపల్లి తండా గ్రామపంచాయతీ సెక్రటరీ తెలియజేస్తున్నారు.రియల్ ఎస్టేట్ వ్యాపారులు ప్రభుత్వ నిబంధనలను బేఖాతరు చేస్తూ కనీస అనుమతులు లేకుండానే వెంచర్లు ఏర్పాటు చేస్తున్నారు.ప్రభుత్వ నిబంధనలను బేఖాతరు చేస్తూ, కనీస అనుమతులు లేకుండానే రియల్ ఎస్టేట్ వ్యాపారులు అక్రమ లేఅవుట్లను ఏర్పాటు చేస్తున్నారు అధికారుల కళ్ల ముందే జరుగుతున్నా, వారు కనీసం స్పందించకపోవడం వెనుక భారీ స్థాయిలో ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.చుంచుపల్లి తండా పరిసరాల్లో గిరిజన చట్టాలను తుంగలో తొక్కుతూ వెలుస్తున్న పలు వెంచర్లకు కనీస అనుమతులు లేవనేది బహిరంగ రహస్యం. పంచాయతీ సెక్రటరీ సైతం ఇదే చెప్తున్నారు కానీ ప్లాట్లు కొన్న అమాయకులు తర్వాత తెలుసుకుంటున్నారు. ఆకులు కాలాక చేతులు పట్టుకుంటే ఏం లాభం అన్నట్టు ముందు ఎవరు చెప్పినా వినకుండా ప్లాట్లు కొనుగోలు చేస్తారు తర్వాత తలలు పట్టుకుంటారు అధికారుల చుట్టూ తిరుగుతారు కానీ ఎటువంటి ప్రయోజనం ఉండదు. మాయమాటలతో సామాన్యులకు ముప్పు ఏర్పడుతుంది ఇక్కడ ప్లాట్లు కొంటే భవిష్యత్తులో రిజిస్ట్రేషన్లు కాక, సామాన్యులు అప్పుల పాలయ్యే ప్రమాదం ఉంది. మౌలిక వసతులు కల్పిస్తామని నమ్మించి ప్లాట్లు అంటగడుతున్న వ్యాపారులు, తీరా అమ్మేశాక కనుమరుగవుతున్నారు.క్షేత్రస్థాయిలో అక్రమ వెంచర్లు వెలుస్తున్నా, సంబంధిత పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడటం లేదు. అక్రమ నిర్మాణాలు జరుగుతున్నప్పుడు నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు. అధికారులు మౌనం వహించడం వెనుక అంతర్యమేమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.అధికారుల మౌనం రియల్ మాఫియాకు వరంగా మారింది.?చుంచుపల్లి తండా పంచాయతీలో జరుగుతున్న ఈ అక్రమ భూ బాగోతంపై జిల్లా అధికారులు తక్షణమే దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. అక్రమ వెంచర్లను గుర్తించి, వాటి ముందు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని, బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

ప్రతి నెల మెడికల్ బోర్డు నిర్వహించాలని సిడఎండి కి వినతి పత్రం...!

తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మిరియాల రాజి రెడ్డి

ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ ప్రధాన కార్యదర్శి సురేందర్ రెడ్డి.

కార్పొరేట్ మెడికల్ బోర్డ్ నిర్వహణ ఇతర సమస్యలపై వినతి

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, **మార్చి 10 (హంస కలంన్యూస్):** ఉద్యోగుల ఆరోగ్య సామర్థ్యాన్ని ఫిట్నెస్ అంచనా వేయడానికి నిర్వహించే కార్పొరేట్ మెడికల్ బోర్డ్ సీఎంబి సమావేశాలు మార్చి 2025 వరకు క్రమం తప్పకుండా జరిగాయి. ఆ తర్వాత, గత బోర్డుల ద్వారా హయ్యర్ సెంటర్లకు రిఫర్ చేయబడిన ఉద్యోగుల కోసం మాత్రమే జూలై 2025లో ఒక ప్రత్యేక బోర్డు నిర్వహించబడింది.అనంతరం, సిక్ రోల్స్‌లో (సిక్ రోల్స్) ఉన్న ఉద్యోగుల కోసం నవంబర్ 2025లో మరొక మెడికల్ బోర్డును నిర్వహించారు. అయితే, అప్పటి నుండి ఇప్పటి వరకు ఎటువంటి మెడికల్ బోర్డు నిర్వహించబడలేదు. ఈ నేపథ్యంలో, ఈ క్రింది అంశాలను మీ పరిశీలన కోసం సమర్పిస్తున్నాము: సి ఎం బి నిర్ణయాల సమీక్ష: కార్పొరేట్ మెడికల్ బోర్డు మూల్యాంకన ప్రక్రియను పునఃసమీక్షించాల్సిన అవసరం ఉంది. తీవ్రమైన గుండె జబ్బులు, నరాల వ్యాధులు, కిడ్నీ సమస్యలు శారీరక వైకల్యంతో బాధపడుతున్న ఉద్యోగులను కూడా పలు సందర్భాల్లో విధులకు అర్హులుగా (ఫిట్) ప్రకటించడం గమనించబడింది. ఇటువంటి ఉద్యోగులను విధుల్లో చేర్చుకోవడం వారి భద్రతకే కాకుండా ఇతరుల భద్రతకు కూడా ముప్పు కలిగించవచ్చు. కావున, జూలై నవంబర్ 2025 బోర్డులలో 'ఫిట్' అని ప్రకటించబడిన వారికి పునఃవైద్య పరీక్షలు రీ-మెడికల్ ఎడమినేషన్) నిర్వహించాలి. ఈ విషయాన్ని గతంలో పలుమార్లు యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లినప్పటికీ, ఇప్పటివరకు ఎటువంటి పురోగతి లేదు. సీఎం బి నిర్వహణ కాలపరిమితి: గతంలో ఉన్న పద్ధతి ప్రకారం, కార్పొరేట్ మెడికల్ బోర్డును ప్రతి నెలా (మంత్లీ బసిస్) నిర్వహించాలి.కారుణ్య నియామకాలు: మరణించిన లేదా వైద్యపరంగా అనర్హత పొందిన (మేదికల్లీ ఇన్వలిడటెడ్) ఉద్యోగుల వారసులకు ఇచ్చే కారుణ్య నియామకాల ప్రక్రియ అక్టోబర్ 2025 నుండి నిలిచిపోయింది. కంపెనీ నిబంధనల ప్రకారం ఈ ప్రక్రియను తక్షణమే పునఃప్రారంభించాలి. కావున, పైన పేర్కొన్న సమస్యలను పరిశీలించి, వాటిని త్వరగా పరిష్కరించేలా సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేయవలసిందిగా కోరుతు సింగరేణి చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ కు వినతిపత్రం అందజేసిన తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నాయకులు.

అభివృద్ధికి, డికె.అరుణమ్మ ఎప్పుడు అడ్డు కాదు.

జూరాల సేఫ్టీ రోడ్డు కచ్చితంగా నిర్మించాల్సిందే ..





మార్చి 10 (హంస కలంన్యూస్): గద్వాల జిల్లా కేంద్రంలో, మంగళవారం డీకే బంగ్లాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ . జల సౌధ లో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఏర్పాటు చేసిన సమావేశంలో మహబూబ్నగర్ ఎంపీ డీకే అరుణమ్మ హాజరై జూరాల సేఫ్టీ కొరకు రోడ్లు నిర్మించకుండా కొత్తపల్లి దగ్గర నిర్మించడం ఏమిటని ప్రశ్నించడం పట్ల కొందరు కాంగ్రెస్ నాయకులు అరుణమ్మ అభివృద్ధికి అడ్డుపడుతున్నదని ఆరోపించడం వారి మూర్ఖత్వానికి నిదర్శనం అని ఆయన తెలిపారు. ప్రస్తుతం ఉన్న బ్రిడ్జి దగ్గర నిర్మిస్తే దరూర్ ఉప్పేరు నాగరదొడ్డి,గార్లపాడు చింతరేవుల, రేవులపల్లి లాంటి ,గ్రామాలు అభివృద్ధి చెందుతాయని వారి త్యాగాలు వృధా కాబోవని తెలిపారు. గతంలో డీకే అరుణమ్మ బ్రిడ్జికి రక్షణ కవచంగా బ్రిడ్జి నిర్మించాలని ప్రతిపాదనలు చేయగా ఈనాడు మంజూరు లభించిందని అట్టి ప్రాంతంలో బ్రిడ్జి నిర్మించాలని ఆదేశాలు ఉన్న అట్టి జీవోను మార్చి కొత్తపల్లి దగ్గర నిర్మించడానికి ప్రజలకు ఏమాత్రం ఇష్టం లేదని అన్నారు. ప్రస్తుతం నర్వా మక్తల్ నారాయణపేట్ తదితర ప్రాంతాలు అభివృద్ధి చెందాయంటే జూరాల బ్రిడ్జి దగ్గర సేఫ్టీ బ్రిడ్జి నిర్మించాలని అన్నారు. చేతనైతే ఆర్ అండ్ బి శాఖ ద్వారా కొత్తగా నిధులు మంజూరు చేయించి కొత్తపల్లి దగ్గర బ్రిడ్జి నిర్మించాలని జూరాల సేఫ్టీ కొరకు మంజూరైన బ్రిడ్జి ఇక్కడే నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆత్మకూరు, గద్వాల అభివృద్ధిలో జూరాల బ్రిడ్జి ఎంతో ప్రాముఖ్యత వహించిందని అట్టి దానిని మారిస్తే ప్రజలు ఊరుకోరని తెలిపారు. ప్రజలను తప్పుదోవ పట్టించే రీతిలో కొత్తపల్లి ప్రాంతంలో బ్రిడ్జి నిర్మిస్తే ఇబ్బందులకు గురవుతారని తెలిపారు. నిన్న డీకే అరుణమ్మ పై అభివృద్ధి అడ్డుకుంటున్నదని ఆరోపించడం కాంగ్రెస్ నాయకులకు సరికాదని అన్నారు.. మీ ప్రభుత్వంలో ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేయండి కానీ అభివృద్ధిలో పాలుపంచుకున్న అరుణమ్మను విమర్శిస్తే ఊరుకోమని తెలిపారు. ర్యాలంపాడు ,గుడ్డెం దొడ్డి రిజర్వాయర్ల స్థాయి పెంచుతామని చెబుతున్న అది సాధ్యం కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి మిర్జాపురం రామచంద్రారెడ్డి, బిజెవైఎం జిల్లా అధ్యక్షుడు మిర్జాపురం వెంకటేశ్వర రెడ్డి,ధరూర్ మండల అధ్యక్షుడు తిమ్మారెడ్డి, చింతరేవుల సర్పంచ్ రాజేష్ అయ్యా,మండల ఎస్సి మోర్చా అధ్యక్షుడు ఆంజనేయులు, మండల నాయకులు హనుమంతరాయ,రామి రెడ్డి, శేఖర్ రెడ్డి, నరసింహ చారి , గార్లపాడు తిప్పన సత్తన్న తదితరులు ఉన్నారు..

కావడం లేదని ధర్నా

బాధితులకు అదే స్థలంలో పక్క ఇల్లు నిర్మించి ఇవ్వాలి

వనపర్తి బ్యూరో **మార్చి 10 (హంస కలంన్యూస్):** బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ ధర్మసమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఖమ్మం భూదాన బాధితులకు అదే స్థలంలో పక్క ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ తో బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ చైర్మన్ ఉ ధర్మసమాజ్ పార్టీ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు డా" విశారదన్ మహారాజ్ చేపడుతున్న శాంతియుత నిరసన ధర్నా , ఆమరణ నిరాహార దీక్ష కార్యక్రమాన్ని భగ్నం చేసి డాక్టర్ విశారదన్ మహారాజ్ ను అరెస్ట్, కిడ్నాప్ 12 గంటల పాటు నిర్బంధించి నందుకుగాను అలాగే ఖమ్మం వెలుగుమట్ల భూభాదితులకు న్యాయం జరిగేందుకుగాను వనపర్తి జిల్లా కేంద్రంలో నిరసన కార్యక్రమం బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ, ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ కన్వీనర్ చిలక బాలరాజ్ సాగర్, జిల్లా కమిటీ సభ్యులు ఉ ధర్మ సమాజ్ పార్టీ నాయకులు సూర్య ప్రకాష్ మహారాజ్, మన్యం, గట్టయ్య, శాంతన్న ఈశ్వర్, రవి, మధు గంధం నాగరాజు వివిధ మండలాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

చలో హైదరాబాద్ గన్ పార్క్ మిలీనియం మార్చ్. విజయవంతం

కరీంనగర్ జిల్లా స్టాపర్ **మార్చి 10 (హంస కలంన్యూస్):** రోజున చలో హైదరాబాద్ గన్ పార్క్ లో నిర్వహిస్తున్న తెలంగాణ ఉద్యమకారుల ఘోరం,తెలంగాణ ఉద్యమ కారుల జేఏసీ ఆధ్వర్యంలో మిలీనియం మార్చ్ డే కార్యక్రమానికి , కరీంనగర్ తెలంగాణ చౌరస్తా (గీత భవన్) నుండి జెండా ఊపి బస్ లు ప్రారంభిచ్చిన ఉద్యమ కారుల జేఏసీ చైర్మన్ వెంకట మల్లయ్య, ఉద్యమ కారుల ఫోరం నగర అధ్యక్షులు గోడిశల రమేశ్ గౌడ్, ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ మిలీనియం మార్చ్ కి తెలంగాణ ఉద్యమ కారులు తెలంగాణ నాలు మూలల నుండి లక్షలాది మంది బయలుదేరడం జరిగిందన్నారు. అనంతరం గన్ పార్కు చేరుకుని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమం నకు ప్రో కోదండరాం, విమలక్క, అద్దంకి దయాకర్, చీమ శ్రీనివాస్, ప్రపూల్ రాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ముఖ్యఅతిధి లుగా పాల్గొంటురని అన్నారు,తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉత్తర తెలంగాణ అధ్యక్షులు ఐల ప్రసన్న, , నగర అధ్యక్షులు గొడిశల రమేశ్ గౌడ్ , కరీంనగర్ జిల్లా ప్రచార కార్యదర్శి వొద్నాల రాజు,మంద వెంకన్న,నర్సిశీగోజు సాగర్, తోట రాకేష్,చిందశీ రాజేశం, బూర్ల ప్రకాష్, వాసం సత్యనారాయణ, బండ గోపాల్ రెడ్డి, గాజర్ల పెంటయ్య, లింగంపల్లి సత్యనారాయణ, పల్లె మురళి, పెద్దపల్లి మధుసూదన్, తోట రాకేష్, ఐల ప్రసన్న, కళ్యాణపు రేఖ, తిరుమల్ రెడ్డి, రాధ, సరస్వతి,రోజా,ఇరుముల్ల మల్లేశం, ఆసియా సుల్తానా,అలువాల రాజు ,రాజేంద్ర ప్రసాద్ మరియు మహిళా ఉద్యమ కారులు 300 మంది పాల్గొన్నారు...

జబర్దస్త్ టీం లో ఎన్నికైన పూదరి ప్రసాద్

శంకరపట్నం **మార్చి 10 (హంస కలంన్యూస్):** కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండల పరిధిలోని మొలంగూరు గ్రామానికి చెందిన పూదరి ప్రసాద్. ఈటీవీ జబర్దస్త్ టీం లో ఎన్నికైనారు. దీంతో మొలంగూర్ గ్రామస్తులే కాకుండా శంకరపట్నం మండలంలో హర్షాతి రేఖలు వ్యక్తం అవుతున్నాయి.వీరి తల్లిదండ్రులు పూదరి మదనమ్మ- కనకయ్య దంపతులకు చెందిన పూదరి తిరుపతి చిన్నవాడైన పూదరి ప్రసాద్ అంచలంచలుగా ఎదిగి ఈటీవీ జబర్దస్త్ టీం లో ఎన్నికైనారు. యూట్యూబ్ ఛానల్స్ లో షార్ట్ ఫిలిమ్స్ లో నటిస్తూ ఈటీవీ జబర్దస్త్ టీం లో నటిస్తున్నాడు. ప్రస్తుతం కరీంనగర్ కమల్ సింగ్ టీం లో నటించారు. ఇతనికి ఈటీవీ జబర్దస్త్ టీం లో ఎన్నికైనప్పటి నుండి గ్రామస్తులు ఎప్పుడు సన్మానం చేద్దామని ఎదురుచూస్తున్నారు. ఇప్పుడు అవకాశం రావడంతో అతనికి మంగళవారం రోజున సన్మానం చేయడం జరిగింది. స్థానిక సర్పంచ పూదరి రాజు గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు పాలెపు తిరుపతి ముదిరాజ్ సంఘ అధ్యక్షుడు గుల్ల పాపయ్య తదితరులు సన్మానించిన వాళ్లు ఉన్నారు. ఈ సన్మానం గ్రామస్తులు చేయడం తనకు ఎంతో సంతోషాన్ని కలిగించిందని పూదరి ప్రసాద్ అన్నారు. మొలంగూర్ గ్రామంలో పుట్టడం నాకు ఎంతో గర్వకారణం అనిపిస్తుందని అయినా తెలిపారు. తాను పేదరికంలో పుట్టినప్పటి నుండి తనకు నటన అంటే బాగా ఇష్టమని అయినా చెప్పారు. తనకు భార్య, కూతురు ఉన్నారని పేర్కొన్నారు. ఉన్నతమైన చదువులు చదవలేకపోయినప్పటికీ సమాజం గురించి చదివినానని అయినా చెప్పారు. ఈ గ్రామస్తులు చేసిన రుణాన్ని తీర్చుకోలేకపోతున్నానని అయినా ఆవేదన వ్యక్తం చేశారు. ఈటీవీ జబర్దస్త్ లో అవకాశం కలగడం ఎంతో సంతోషం కలిగిస్తుందని పేర్కొన్నారు.

ఎం ఆర్సి సిబ్బంది నల్ల బ్యాడ్జీలతో నిరసన

కురవి మహబూబాబాద్ జిల్లా **మార్చి 10 (హంస కలంన్యూస్):** కురవి మండల విద్యా వనరుల కేంద్రం లో సమగ్ర శిక్షలో పనిచేస్తున్న ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంతో పాటు పేస్కేల్ అమలు చేయాలని గతేడాది 29 రోజుల సమ్మె కాలపు వేతనాన్ని వెంటనే చెల్లించాలని కురవి మండల ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్ వెల్దండి ప్రభాకర్ డిమాండ్ చేశారు మంగళవారం మండల విద్యా కేంద్రంలో ఎంఆర్సి సిబ్బంది భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరిస్తామని గతంలో హామీ ఇచ్చి నా నేటికీ పట్టించుకోవడంలేదని వాపోయారు. యూటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం పిలుపు మేరకు మంగళవారం మండల కేంద్రంలోని ఎం.ఆర్.సి కార్యాలయం ఎదుట సమగ్ర శిక్ష ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు కార్యక్రమంలో ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్ ప్రభాకర్, సిసిఓ విజయలక్ష్మి, ఐ ఈ ఆర్ పి లు మంగీలాల్, వీరేందర్, సీ ఆర్ పి మరియు మెసెంజర్ రాజేష్ పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం



కరీంనగర్ జిల్లా స్టాపర్ **మార్చి 10 (హంస కలంన్యూస్):** అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ వారి ఆదేశం మేరకు కరీంనగర్ అంబేద్కర్ స్టేడియం నందు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. బిపి మరియు షుగర్ పరీక్షలు నిర్వహించారు. ప్రతి ఒక్కరూ ఉచిత వైద్య శిబిరానికి హాజరై షుగర్ బిపి టెస్టులు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో రీజియన్ చైర్ పర్సన్ సూర గీత, క్లబ్ అధ్యక్షులు గంప హరిణి, ప్రధాన కార్యదర్శి కే శెట్టి విశాల, మరియు క్లబ్ సభ్యులు కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రాగం అనిరుధ్ యాదవ్ జన్మదిన వేడుకలలో పాల్గొన్న జై హనుమాన్ యూత్ సభ్యులు



శేరిలింగంపల్లి **మార్చి 10 (హంస కలంన్యూస్):** శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తనయుడు,రాష్ట్ర యువజన నాయకులు రాగం అనిరుధ్ యాదవ్ జన్మదిన శుభ సందర్భాన్ని పురస్కరించుకుని నల్లగండ్లలోని వర్టెక్స్ కింగస్టన్ పార్క్ విల్లాస్ నివాసంలో అంగరంగ వైభవంగా నిర్వహించిన జన్మదిన వేడుకలలో బాపునగర్ జై హనుమాన్ యూత్ సభ్యులు కే.రాజ్ కుమార్, కే.తిరుమలా చారి, వీ. మహేష్ చారి, పీ.కృష్ణ గౌడ్ లు పాల్గొని యువజన నాయకులు రాగం అనిరుధ్ యాదవ్ ను శాలువాలతో సత్కరిస్తూ, పూలబొకేలను బహుకరిస్తూ, ఆత్మీయతతో నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఉండాలని ఆశీర్వదిస్తూ హృదయపూర్వకంగా రాగం అనిరుధ్ యాదవ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

హొయలు పోతున్న ముద్దుగుమ్మ





న్యూ డెంట్ ఆఫ్ ది ఇయర్ 2 సినిమాతో 2019లో బాలీవుడ్ కి పరిచయం అయిన ముద్దుగుమ్మ అనన్య పాండే. మొదటి సినిమాతోనే నటిగా మంచి గుర్తింపుని సొంతం చేసుకుంది, కానీ ఆ వెంటనే కరోనా కారణంగా సినిమా ఇండస్ట్రీ స్తంభించి... ఆమెకు మరిన్ని ఆఫర్లు రాలేదు. 2022లో విజయ్ దేవరకొండ హీరోగా పూరి జగన్నాథ్ దర్శకత్వంలో రూపొందిన లైగర్ సినిమాలో ఈ అమ్మడు హీరోయిన్గా నటించింది. తెలుగుతో పాటు బాలీవుడ్ లోనూ ఆ సినిమాతో మంచి గుర్తింపు వస్తుందని చాలా ఆశ పడింది. కానీ సినిమా బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్ గా నిలిచింది. సినిమా ప్రారంభమైనప్పటి నుండి తెలుగులోనూ ఆమె గురించి ప్రచారం జరిగింది, కానీ సినిమా విడుదలైన తర్వాత ఇలాంటి పాత్రను ఎలా అనన్య పాండే ఒప్పుకుంది అంటూ చాలా మంది విమర్శించారు. కీర్తికి సక్సెస్ దక్కేదెప్పుడు? బాలీవుడ్ లోనూ ఈమెకి ఆ సినిమా కారణంగా నెగటివ్ రెస్పాన్స్ వచ్చింది. దాంతో సౌత్ నుండి మరిన్ని అవకాశాలు వచ్చినా కూడా అనన్య పాండే సున్నితంగా తిరస్కరిస్తూ వచ్చింది. మెల్లమెల్లగా బాలీవుడ్లో సినిమాలు చేసుకుంటూ అక్కడ స్టార్ హీరోయిన్గా నిలదొక్కుకునే ప్రయత్నాలు చేస్తోంది. ఈ సంవత్సరం ఇప్పటికే కేసరి చాప్టర్ 2 సినిమాలో నటించిన విషయం తెలిసిందే, ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద మిశ్రమ స్పందన దక్కించుకున్నప్పటికీ ఈమెకి నటిగా పరవాలేదు అన్నట్లు గుర్తింపును తెచ్చి పెట్టింది. వెండి ఏతెరపై మాత్రమే కాకుండా బుల్లి తెరపై కూడా ఈమె తన సత్తాను చాటేందుకు ప్రయత్నాలు చేస్తుంది. ముఖ్యంగా కొన్ని రియాల్టీ షోలో పాల్గొనడం ద్వారా ఎప్పటికప్పుడు జనాలు కనిపిస్తూ వస్తోంది. అక్కడ ఫ్యామిలీ మ్యాన్ తర్వాత కాంతార1కే స్థానం బాలీవుడ్ లో ఈ అమ్మడు భవిష్యత్తులో మంచి స్టార్ హీరోయిన్గా వెలుగు వెలుగుతోంది అంటూ చాలా మంది నమ్మకం వ్యక్తం చేస్తున్నారు. అందుకు తగ్గట్లే ఈ అమ్మడు బాలీవుడ్ లో సినిమాలు చేస్తూనే సోషల్ మీడియా ప్లాట్ఫారం ముఖ్యంగా ఇంస్టాగ్రామ్ లో యాక్టివ్ గా కనిపిస్తూ ఉంటుంది. ఇంస్టాగ్రామ్ లో ఈమె షేర్ చేసే ఫోటోలు కారణంగా పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపు సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. ఈ మధ్య కాలంలో ఈ అమ్మడు వరుసగా అందాల ఆరబోత ఫోటో షూట్లని సోషల్ మీడియా ద్వారా రిలీజ్ చేస్తూ వస్తుంది. తాజాగా ఈ ఫోటోలు అందరినీ ఆకట్టుకుంటున్నాయి ఈమె స్కిన్ షో చేసిన ప్రతి ఫోటో షూట్ సూపర్ హిట్ అన్నట్లుగా నిలుస్తాయి. ఈ ఫోటో షూట్ లో కూడా హొయలు పోతూ ఫోటోలకు ఫోజులిచ్చింది. దాంతో ఈ అమ్మడి అందానికి ప్రతి ఒక్కరు ఫిదా అవుతున్నారు. ముగింపు వేళ బేబమ్మ బ్లాక్ బస్టర్ కొట్టేనా? అందంగా ఎవరైనా ఉంటారు, కానీ ఫోటోలకి తగ్గట్లుగా అందంగా కనిపించడం చాలా కొద్ది మందికే సాధ్యమవుతుంది, అనన్య పాండే ఆ విషయంలో ఎప్పటికప్పుడు ముందు ఉంటుంది అనడంలో సందేహం లేదు. అందాల ఆరబోత ఫోటోలతో ఎప్పటికప్పుడు ఆకట్టుకుంటూ అలరిస్తూ వస్తుంది. ప్రస్తుతం ఈ అమ్మడు చేస్తున్న సినిమాలు మాత్రమే కాకుండా మరో రెండు మూడు సినిమాలు చర్చలు దశలో ఉన్నాయి. ఇండస్ట్రీలో ఈమెకి ఉన్న పరిచయాలు అలాగే బ్యాక్ గ్రౌండ్ కారణంగా వరుస సినిమా ఆఫర్లు దక్కుతున్నాయి. పైగా అందంతో పాటు అభినయంతో కూడా మెప్పిస్తున్న కారణంగా భవిష్యత్తులో ఈమె బాలీవుడ్ స్టార్ హీరోయిన్స్ జాబితాలో చోటు దక్కించుకొనే అవకాశం ఉందని విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. తెలుగులో లైగర్ సినిమాతో నిరుత్సాహపరిచినప్పటికీ ఈమెకి టాలీవుడ్ ప్రేక్షకులు ఫిదా అయ్యారు, అందుకే తెలుగులో ముందు ముందు మరిన్ని సినిమాలు ఏమి చేస్తే చూడాలని అభిమానులు కోరుకుంటున్నారు. మరి ఈ అమ్మడు తెలుగులో నటిస్తుందా అనేది చూడాలి.

స్టార్ ను ఎలా అయ్యానో తెలియదు

ఎన్నో ఏళ్ల నుంచి బాలీవుడ్ లో స్టార్ హీరోగా కొనసాగుతున్న ఆమిర్ ఖాన్ తన కెరీర్లో ఎన్నో సినిమాలతో డిఫరెంట్ డిఫరెంట్ ప్రయోగాలు చేశారు. ఆయన సినిమాల ఎంపిక మొదట్నుంచి కూడా చాలా కొత్తగా ఉండేది. అయితే ఆ ప్రయోగాల్లో కొన్ని సినిమాలు హిట్లుగా నిలిస్తే, మరికొన్ని మాత్రం బెడిసికొట్టాయి. అయినప్పటికీ ఆమిర్ ప్రయోగాలు చేయడం మానలేదు. ఎన్నో రిస్క్లు తీసుకున్నా రీసెంట్ గా 56వ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియా ఈవెంట్ కు హాజరైన ఆమిర్ కొన్ని ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేయగా, ఆ కామెంట్స్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. తాను స్టార్డమ్ విషయంలో, సినిమాల సెలక్షన్ విషయంలో, తన కెరీర్ లో తీసుకున్న రిస్క్ల గురించి మాట్లాడారు. తానెలా స్టార్ ఎలా అయ్యానో తనకే తెలియదని, స్టార్డమ్ కు కావాల్సిన రూల్స్ ను తాను చాలా సార్లు బ్రేక్ చేశానని చెప్పారు. పిక్ టాక్: హొయలు పోతున్న ముద్దుగుమ్మ తాను లగాన్, సర్ఫరోష్, తారే జమీన్ పర్ లాంటి ఎన్నో ఎక్స్పెరిమెంటల్ మూవీస్ ను చేశానని, వాటిని ఆడియన్స్ ఆదరిస్తారా లేదా తనకప్పుడు తెలియదని సోషల్ మెసేజ్ తో సినిమాలు చేయడం తనకు ఇష్టముండదని, అలా చేయడానికి తానేమీ కార్యకర్తను కాదని, మొదటి నుంచి కూడా తనకు కథలు చెప్పడమంటే ఇష్టమని, తన సినిమాల్లో ఏదైనా మెసేజ్ ఉన్నా అది కాకతాళీయమేనని చెప్పారు. థియేటర్లకు వచ్చేది పాఠాలు వినడానికి కాదు కీర్తికి సక్సెస్ దక్కేదెప్పుడు? ఆడియన్స్ థియేటర్లకు వచ్చేది పాఠాలు నేర్చుకోవడానికి కాదని, వాళ్లు థియేటర్లకు వచ్చేది ఎంటర్టైన్మెంట్ కోసమేనని, తన బాధ్యత ఆడియన్స్ ను ఎంటర్టైన్ చేయడమేనని, తన మొదటి టార్గెట్ వినోదమేనని, ట్రెండ్ చూసి సినిమాలు చేయడం తనకు అలవాటు లేదని, అప్పట్లో గజినీ మూవీ చేసేటప్పుడు చాలా మంది తనకు ఆ మూవీ చేయొద్దని చెప్పారని, యాక్షన్ సినిమాలు ట్రెండ్ కాదన్నారని, కానీ ఆ మూవీ రిలీజయ్యాక యాక్షన్ కూడా ఫ్యాషన్ అయిపోయిందని చెప్పారు. గత కొన్నాళ్లుగా నిర్మాణంపై ఫోకస్ చేయడంతో నటుడిగా ఎక్కువ ఫోకస్ చేయలేకపోయానని, ఇకపై నిర్మాణంపై కాకుండా యాక్టింగ్ పైనే ఫోకస్ చేయనున్నట్టు ఆమిర్ తెలిపారు.

కీర్తికి సక్సెస్ దక్కేదెప్పుడు?

సౌత్ ఇండియన్ స్టార్ హీరోయిన్ కీర్తి సురేష్ ఈ మధ్య వరుస ఫ్లాపులను ఎదుర్కొంటుంది. గత కొన్నాళ్లుగా కీర్తి నుంచి వచ్చిన ఏ సినిమాలూ తెలుగులో పెద్దగా ఆడటం లేదు. రీసెంట్ గా కీర్తి నటించిన రివాల్వర్ రీటా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. మంచి అంచనాలతో రిలీజైన రివాల్వర్ రీటా కూడా బాక్సాఫీస్ వద్ద ఆశించిన ఫలితాన్ని అందుకోలేక పోయింది. ఫలితం లేకుండా పోయిన కీర్తి ప్రమోషన్స్ స్వయంగా కీర్తి సురేష్ ఈ చిత్ర ప్రమోషన్స్ లో పాల్గొని సినిమాను ప్రమోట్ చేసినప్పటికీ అది కూడా ఏ మాత్రం మెరుగైన ఫలితాన్ని ఇవ్వలేకపోయింది. ఇంకా చెప్పాలంటే చాలా మందికి అసలు ఆ సినిమా ఒకటి రిలీజైంది అని కూడా తెలియదు. దానికి తోడు సినిమాలో కంటెంట్ కూడా పెద్దగా క్లిక్ అవకపోవడంతో రివాల్వర్ రీటా మొదటి రోజే డిజాస్టర్ గా నిలిచింది. పిక్ టాక్: హొయలు పోతున్న ముద్దుగుమ్మ కీర్తి ఖాతాలో మరో ఫ్లాపు రివాల్వర్ రీటా రిజల్ట్ తో కీర్తి మరోసారి తన ఖాతాలో ఫ్లాపును వేసుకుంది. దీంతో కీర్తి తనకు సక్సెస్ ఎప్పుడెప్పుడొస్తుందా అని ఎదురుచూస్తోంది. మొన్నామధ్య కీర్తి తెలుగులో చేసిన ఉప్పు కప్పురంబు సినిమా కూడా డైరెక్ట్ గా ఓటీటీలో రిలీజవగా, అది కూడా అంచనాలను అందుకోలేకపోయింది. ఇక రఘుతాత మూవీ కూడా అంతే, సినిమా కూడా ఆడియన్స్ ను మెప్పించలేకపోయింది. కాగా కీర్తి భోళాశంకర్ తర్వాత తెలుగులో డైరెక్ట్ సినిమాలు చేసింది లేదు. పెళ్లి తర్వాత కాస్త గ్యాప్ తీసుకున్న కీర్తి సురేష్ ఇప్పుడా గ్యాప్ ను పూరించాలని వరుస సినిమాలను లైన్ లో పెట్టి అందులో భాగంగానే రివాల్వర్ రీటాను ఆడియన్స్ ముందుకు తీసుకొస్తే, అది కాస్తా ఫ్లాపుగా నిలిచింది. ప్రస్తుతం కీర్తి విజయ్ దేవరకొండ సరసన దిల్ రాజు బ్యానర్ లో ఓ సినిమాను చేస్తున్న సంగతి తెలిసిందే. మరి ఈ సినిమా అయినా కీర్తికి మంచి సక్సెస్ ను అందిస్తుందేమో చూడాలి.

అక్కడ ఫ్యామిలీ మ్యాన్ తర్వాత కాంతార1కే

ఇండియన్ సినీ వరల్డ్ లో సత్తా చాటిన కాంతార చాప్టర్1 ఇప్పుడు మరోసారి వార్తల్లోకెక్కింది. రిషబ్ శెట్టి దర్శకత్వం వహిస్తూ నటించిన ఈ సినిమా కాంతార మూవీకి ప్రీక్వెల్ గా రూపొందింది. అన్ని రకాల ఆడియన్స్ ను అలరించి బాక్సాఫీస్ వద్ద భారీ సక్సెస్ ను అందుకున్న కాంతార1 రిలీజ్ తోనే దేశవ్యాప్తంగా రూ.800 కోట్లకు పైగా కలెక్షన్లను అందుకోవడమే కాకుండా కెజిఎఫ్2 తర్వాత కన్నడ ఇండస్ట్రీలో రెండో అతి భారీ హిట్ గా నిలిచింది. రిలీజైన వారానికే ఓటీటీలోకి.. అక్కడైనా హిట్ చేస్తారా? డీల్ వల్ల ఆలస్యమైన హిందీ ఓటీటీ రిలీజ్ ఆడియన్స్ తో పాటూ క్రిటిక్స్ నుంచి కూడా ప్రశంసలందుకున్న కాంతార1 అక్టోబర్ 31 నుంచే ఓటీటీలో అందుబాటులోకి వచ్చింది. కాంతార1 తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ వెర్షన్లు అక్టోబర్ 31 నుంచే ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ కు రాగా, హిందీ వెర్షన్ మాత్రం కాస్త ఆలస్యంగా ఓటీటీలో రిలీజైంది. మల్టీప్లెక్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా రూల్స్ ప్రకారం హిందీ వెర్షన్ థియేట్రికల్ రిలీజ్ తర్వాత కనీసం 8 వారాలైనా పూర్తవాలి. క్లాప్ కొట్టక ముందే ఓటీటీ ఫిక్స్...! టాప్2 ప్లేస్ లో కాంతార1 రీసెంట్ గా గురువారం నుంచి కాంతార చాప్టర్1 హిందీ వెర్షన్ ప్రైమ్ వీడియోలో అందుబాటులోకి రాగా, ఈ మూవీ రిలీజైన రెండు రోజుల్లోనే డబ్బింగ్ వెర్షన్ డిజిటల్ ప్లాట్ఫామ్ యొక్క ఇండియన్ చార్ట్స్ లో టాప్2 ప్లేస్ ను దక్కించుకుని మరోసారి కాంతార1 వార్తల్లో నిలిచింది. ఈ చార్ట్స్ లో మనోజ్ బాజ్పాయి నటించిన సెన్సేషనల్ సిరీస్ ది ఫ్యామిలీ మ్యాన్3 మొదటి ప్లేస్ లో ఉంది. కాంతార చాప్టర్1 లోని దేవతారాధన, గ్రామీణ సంప్రదాయాలు, అటవీ సంస్కృతి, యాక్షన్ సీన్స్ సినిమాను నెక్స్ట్ లెవెల్ కు చేర్చగా ఈ సీన్స్ అన్నీ నార్త్ ఆడియన్స్ కు విపరీతంగా నచ్చాయి. రుక్మిణి వసంత్ హీరోయిన్ గా నటించిన ఈ మూవీని హొంబలే ఫిల్మ్స్ సంస్థ భారీ బడ్జెట్ తో నిర్మించగా, అజనీష్ లోకనాథ్ సంగీతం అందించారు. ఏదేమైనా సినిమాలో మంచి కంటెంట్ ఉంటే కేవలం బాక్సాఫీస్ వద్దే కాకుండా ఓటీటీ తో కూడా సెన్సేషన్ సృష్టించొచ్చని కాంతార1 ప్రూవ్ చేసింది.

స్థానం ఇండియన్ సినీ వరల్డ్ లో సత్తా చాటిన కాంతార చాప్టర్1 ఇప్పుడు మరోసారి వార్తల్లోకెక్కింది. రిషబ్ శెట్టి దర్శకత్వం వహిస్తూ నటించిన ఈ సినిమా కాంతార మూవీకి ప్రీక్వెల్ గా రూపొందింది.

ముగింపు వేళ బేబమ్మ బ్లాక్ బస్టర్ కొట్టేనా?

కస్టడీ తో కృతిశెట్టి అలియాస్ బేబమ్మ కోలీవుడ్ లో లాంచ్ అయిన సంగతి తెలిసిందే. కానీ ఈ సినిమా అమ్మడికి నిరాశనే మిగిల్చింది. ఆమెతో పాటు, నాగ చైతన్యకు కస్టడీ కలసి రాలేదు. తెలుగు, తమిళ్ లో రూపొందిన సినిమా రొటీన్ థ్రిల్లర్ చిత్రంగా బాక్సాఫీస్ వద్ద తేలిపోయింది. అప్పటికే కృతిశెట్టి తెలుగు సినిమాలతో ఫ్లాప్ లు ఎదుర్కు టుంది. కస్టడీ తో హిట్ అందుకుంటే? అక్కడైనా స్థిరపడొచ్చు అన్న ఆలోచనలో ఉంది. కానీ పరాజయం ఆలోచనలో పడేసింది. దీంతో మలయాళంలో ఎంట్రీ ఇచ్చింది. అక్కడ మాత్రం ఏఆర్ ఎమ్ తో గత ఏడాది మంచి విజయాన్నే అందుకుంది. పిక్ టాక్: హొయలు పోతున్న ముద్దుగుమ్మ రెండు క్రేజీ ప్రాజెక్ట్ లతో: కానీ అమ్మడు ఇంకా అక్కడ సెకెండ్ ప్రాజెక్ట్ కి సైన్ చేయలేదు. మరి కొత్త ఏడాదైనా మాలీవుడ్ నుంచి గుడ్ న్యూస్ చెబుతుందేమో చూడాలి. ఆ సంగతి పక్కన బెడితే అమ్మడు తాజాగా రెండు తమిళ సినిమాలతో ప్రేక్షకుల ముం దుకు రావడానికి రెడీ అవుతుంది. అవి రెండు ఒకే నెలలో విడుదల కావడం విశేషం. ఇంతకీ ఏంటా ప్రాజెక్ట్ లు అంటే వివరాల్లోకి వెళ్లాల్సిందే. కార్తీ హీరోగా నలన్ కుమార్ స్వామి దర్శకత్వంలో వా వాతయార్ తెరకెక్కిన సంగతి తెలిసిందే. ఈ చిత్రం తెలుగులో అన్నగారు వస్తున్నార టైటిల్ లో అనువాదమైంది. ఇందులో హీరోయిన్ గా కృతి శెట్టి నటించింది. కీర్తికి సక్సెస్ దక్కేదెప్పుడు? డిసెంబర్ లోనే రెండు రిలీజ్ లు: ఈ చిత్రం అన్ని పనులు పూర్తి చేసుకుని డిసెంబర్ 5న చిత్రం రిలీజ్ కానుంది. ఇప్పటికే రిలీజ్ అయిన ప్రచార చిత్రాలకు మంచి రెస్పాన్స్ వచ్చింది. కార్తీ నుంచి మరో పక్కా ఎంటర్ టైనర్ ఖాయమనే పాజిటాక్ మొదలైంది. అలాగే కోలీవుడ్ యువ సంచలనం ప్రదీప్ రంగనాథ్ కి జోడీగా లవ్ ఇన్సురెన్స్ కంపెనీ లోనూ కృతిశెట్టి నే హీరోయిన్ గా నటించింది. విగ్నేశ్ శివన్ దర్శకత్వం వహించిన సినిమా ఇప్పటికే రిలీజ్ అవ్వాలి. కానీ పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో జాప్యం కారణంగా వీలు పడలేదు. ఎట్టకేలకు అన్ని పనులు పూర్తి చేసుకుని డిసెంబర్ 18న ఈచిత్రం రిలీజ్ అవుతుంది. అక్కడ ఫ్యామిలీ మ్యాన్ తర్వాత కాంతార1కే స్థానం కొత్త ఏడాది ముంగిట కొట్టేనా? తెలుగులోనూ ఈ సినిమా పెద్ద ఎత్తున రిలీజ్ అవుతుంది. టాలీవుడ్ యువతలో ప్రదీప్ కి మంచి క్రేజ్ ఉంది. ఈ నేప థ్యంలో సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. సినిమాలో నయనతార కూడా గెస్ట్ రోల్ పోషించడంతో? మరింత హైప్ క్రియేట్ అవుతుంది. ఇలా రెండు తమిళ సినిమాలతో కృతి శెట్టి ఒకే నెలలో ప్రేక్షకుల ముందు కొస్తుంది. ఇంత వరకూ అమ్మడి కెరీర్ లో ఇలాంటి రిలీజ్ సన్నివేశం చోటు చేసుకోలేదు. దీంతో కృతి ఎంతో ఎగ్జైట్ అవుతుంది. ఈ సినిమా ఫలితాలు కృతి శెట్టికి కీలకమే. ఇవి విజయం సాధిస్తే తమిళ్ లో బిజీ అవ్వడానికి అవకాశం ఉంటుంది. మరి కొత్త ఏడాదిలోకి అడుగు పెట్టే ముందు అమ్మడి సౌండింగ్ ఎలా ఉంటుందో చూడాలి.